RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 25 మార్చ్ 2026 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:248

## పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై బుధవారం అఖిల పక్ష సమావేశం : ప్రధాని మోదీ




న్యూఢిల్లీ మార్చ్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల అంశంపై సమీక్ష నిర్వహించే నేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియా అంశంపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించిన విషయం తెలిసిందే. సోమవారం లోక్‌సభలో, ఇవాళ రాజ్యసభలో ఆయన ప్రసంగించారు. ఇరాన్ సంక్షోభం వల్ల ప్రపంచవ్యాప్తంగా దీర్ఘకాలిక ప్రభావం పడే అవకాశాలు ఉన్నట్లు లోక్‌సభలో మోదీ అన్నారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ధీటుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కోవిడ్‌ను ఎదుర్కొన్న రీతిలో రాబోయే రోజులకు ప్రిపేరై ఉండాలన్నారు.ఇవాళ రాజ్యసభలో కూడా మోదీ ఈ అంశాలనే ప్రస్తావించారు. అన్ని వనరుల నుంచి గ్యాస్‌ను, క్రూడ్ ఆయిల్‌ను సమీకరించే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల తీవ్ర ఎనర్జీ సంక్షోభం ఏర్పడిందని, ఆ సంక్షోభాన్ని తట్టుకునే రీతిలో ప్రయత్నాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. చర్చలు, దౌత్యం ద్వారా శాంతిని నెలకొల్పాలని భావిస్తున్నామన్నారు. యుద్ధ ఉద్రిక్తతలు తగ్గాలని, హోర్ముజ్ జలసంధిని ఓపెన్ చేయాలని ఆయన కోరారు. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలన్నారు.ఒకవేళ పశ్చిమాసియా పరిస్థితులు సుదీర్ఘ కాలం కొనసాగితే అప్పుడు పరిస్థితులు భయానకంగా ఉంటాయన్నారు. భారత్ వద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నుల రిజర్వ్ ఇంధనం ఉన్నట్లు చెప్పారు. రాబోయే రోజుల ఆ సంఖ్యను 65 లక్షల మెట్రిక్ టన్నులకు చేర్చనున్నట్లు తెలిపారు. ఇంధన నౌకల తయారీ ప్రాజెక్టు కోసం సుమారు 70 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

## ప్రభుత్వ నిర్ణయం ప్రకారం అక్రీడేషన్ కార్డులు

**అర్హులైన జర్నలిస్టులకు కార్డుల మంజూరు -- ఏప్రిల్ మొదటివారంలో తిరిగి సమావేశం కానున్న కమిటీ.**

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిహైదరాబాద్, మార్చి 24: హైదరాబాద్‌లోని ఎఫ్‌డీసీ బోర్డు రూమ్‌లో ఈ రోజు రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ (ఎస్ఎంఏసీ -- స్టేట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ) సమావేశం జరిగింది. ప్రెస్ అకాడమీ, ఎస్ఎంఏసీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సమాచార--పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్, ఎస్ఎంఏసీ కో-చైర్‌పర్సన్ సీహెచ్ ప్రియాంకతో కలిసి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అక్రిడిటేషన్ కోసం జర్నలిస్టులు సమర్పించిన దరఖాస్తులను కమిటీ సభ్యులు సమగ్రంగా పరిశీలించారు.



జర్నలిస్టుల నుంచి అందిన ప్రతి దరఖాస్తును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు కార్డు మంజూరులో ఎలాంటి లోపం ఉండదని స్పష్టం చేశారు.



అక్రిడిటేషన్ కమిటీ సమావేశాన్ని వచ్చే నెల మొదటివారంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంకా దరఖాస్తు చేసుకోని అర్హులైన జర్నలిస్టులు ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. జిల్లాల వారీగా కలెక్టర్లు పంపే 'జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)' ప్రతిపాదనలను కూడా పరిశీలించి ఆమోదం తెలుపుతుందని వెల్లడించారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లను కోరారు.

సమాచార--పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డి.ఎస్. జగన్ పాటు ఇతర కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.



## డి లిమిటేషన్ ,50 శాతం పార్లమెంట్ స్థానాల పెంపు పై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



ఇప్పుడు ఎంపీ స్థానాల్లో ఉత్తరాది దక్షిణాది రాష్ట్రాల మధ్య అంతరం ఎంత ఉందో అంతే స్థాయిలో సీట్ల పెంపు జరగాలి

దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో కేంద్రం అన్యాయం,వివక్ష చూపుతుంది

దక్షిణాది రాష్ట్రాలు డి లిమిటేషన్ పై పోరాటానికి సిద్ధం కావాలి

50 శాతం సీట్ల పెంపు ఏ లెక్కల ప్రకారం జరుగుతుంది

50 శాతం సీట్ల పెంపు అనేది ఫైనల్ బుల్లెట్

ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్ల పెంపుతో దక్షిణాది రాష్ట్రాల అవసరం లేకుండా కేంద్రం లో ప్రభుత్వం ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుంది

50 శాతం సీట్ల పెంపు వల్ల కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటులో మా అవసరం లేకుండా పోతుంది

కేంద్ర ప్రభుత్వంలో జాతీయ రాజకీయాల్లో దక్షిణాది రాష్ట్రాల నేతలకు చోటు లేకుండా పోతుంది

జనాభా ఆధారంగా సీట్ల పెంపు జరిగినా దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది

అన్ని పక్షాలతో చర్చ జరిపి సీట్ల పెంపు పై ముందుకు వెళ్ళాలి

నియోజకవర్గాల పెంపు దక్షిణాది రాష్ట్రాలకు వ్యతిరేకం

ఉత్తర భారతానికి దక్షిణ భారతానికి మధ్య అంతరాన్ని ఎన్డీఏ ప్రభుత్వం పెంచుతుంది

దక్షిణాది రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తా

రేవంత్ రెడ్డి

## గత పదేళ్లుగా వికలాంగులు, వితంతువుల పెన్షన్లు పెంచని బిజెపి..

**బడా పారిశ్రామికవేత్తలకే రూ.16 లక్షల కోట్ల రుణమాఫీ**

**బిజెపిపై మంత్రి సీతక్క ఫైర్**



హైదరాబాద్ మార్చ్ 24 ;బిజెపిపై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసనసభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత పదేళ్లుగా వికలాంగులు, వితంతువుల పెన్షన్లు పెంచని బిజెపి.. బడా పారిశ్రామికవేత్తలకే రూ.16 లక్షల కోట్ల రుణమాఫీ చేసిందని, రైతులను విస్మరించిందని సీతక్క ధ్వజమెత్తారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఉన్నా నిధులు తేవడంలో విఫలమయ్యారని, కేంద్రం సహకరించకున్నా తాము ఆరు గ్యారెంటీలను, ఉచిత విద్యుత్, సన్నబియ్యం బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. చారిత్రక ప్రదేశాల పర్యటనలు పెట్టుబడి సలహా సేవలు జిల్లా సమాచారం టి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇప్పటికే 4.70 లక్షల మంది మహిళలు వ్యాపారాలు ప్రారంభించారని మంత్రి తెలిపారు. కేంద్రం తెచ్చిన మార్పుల వల్ల పని దినాలు తగ్గి రాష్ట్రంపై భారం పడుతోందని, చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గాంధీజీని చంపిన గాడ్సేకు నూా తో సంబంధం లేదా అని ప్రశ్నిస్తూ, విభజన హామీలు నెరవేర్చకుండా ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తే ఉపయోగం లేదని సీతక్క ఎద్దేవా చేశారు.

## చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ.. ఏపీలో ఫిల్మ్ సిటీ, షూటింగ్‌లపై కీలక చర్చలు





ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వేదికగా ఒక ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. బాలీవుడ్ దిగ్గజ నటుడు సంజయ్ దత్, తన బృందంతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. సచివాలయంలోని సీఎం ఛాంబర్‌లో జరిగిన ఈ సమావేశం జరిగింది. సంజయ్ దత్‌తో పాటు గౌరవ్ దూబే, కునాల్ పటేల్, అనుజ్ కుమార్ వంటి ప్రముఖులు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు, సంజయ్ దత్ కాసేపు ఏకాంతంగా కూడా మాట్లాడుకున్నారు. రాష్ట్రంలో సినిమా రంగానికి సంబంధించి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు సంజయ్ దత్ ముఖ్యమంత్రికి వివరించారు.

అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఫిల్మ్ సిటీ నిర్మాణానికి ఉన్న అవకాశాలను సీఎం వివరించారు. విశాఖపట్నం లాంటి నగరాల్లో బాలీవుడ్ సినిమాల షూటింగ్‌లకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, సింగిల్ విండో క్లియరెన్స్ విధానంపై సీఎం క్లారిటీ ఇచ్చారు. ఏపీ ప్రభుత్వం సినిమా రంగానికి ఇచ్చే ప్రోత్సాహకాలను సంజయ్ దత్ బృందం ఆసక్తిగా అడిగి తెలుసుకుంది.

కేవలం నటుడిగానే కాకుండా, చిత్ర నిర్మాణ రంగంలో కూడా అనుభవం ఉన్న సంజయ్ దత్ బృందాన్ని ఏపీలో స్టూడియోలు లేదా పోస్ట్ ప్రొడక్షన్ యూనిట్లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు.సినిమా షూటింగ్‌లకు ఏపీని కేంద్రంగా చేయాలన్న ప్రభుత్వ ఆలోచనలు, ఉన్న అవకాశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఫిలిం స్టూడియోలు, ఇతర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ పరంగా ప్రణాళికలు ఉన్నామని సంజయ్ దత్‌కు ముఖ్యమంత్రి వివరించారు. తద్వారా సినిమా, వినోద రంగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు కలిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముఖ్యమంత్రి సంజయ్ దత్‌ను కోరారు.

## పెద్దపల్లిలో సెమీకండక్టర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలి

## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ




పెద్దపల్లి ప్రాంత అభివృద్ధి మరియు యువత ఉపాధి అవకాశాల దృష్ట్యా సెమీకండక్టర్ ఫెసిలిటీ ఏర్పాటు చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో సుమారు వేల కోట్ల పెట్టుబడితో సెమీకండక్టర్ ఫెసిలిటీ ఏర్పాటు చేస్తే, వేలాది మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆయన పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్ట్‌ను పెద్దపల్లిలో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు ప్రాతినిధ్యాలు సమర్పించినప్పటికీ, చివరి నిమిషంలో ఆ ప్రాజెక్టును ఇతర ప్రాంతానికి మళ్లించడం అన్యాయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లికి రావాల్సిన ఈ గొప్ప అవకాశం మాకు దక్కకుండా చేయడం తీవ్ర నిరాశ కలిగించింది అని ఆయన అన్నారు.

ఈ ప్రాజెక్ట్ ద్వారా స్థానిక యువతకు ఉద్యోగాలు, ప్రాంతానికి పారిశ్రామిక అభివృద్ధి, ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని ఆయన వివరించారు. అయినప్పటికీ పెద్దపల్లిని పక్కన పెట్టి ఇతర ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వడం సరైన విధానం కాదని విమర్శించారు.

పెద్దపల్లిలో సెమీకండక్టర్ ఫెసిలిటీ ఏర్పాటు చేయాలని, ప్రాంతానికి న్యాయం చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల అభివృద్ధి కోసం పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

ప్రజాబలం

25 మార్చ్ 2026 బుధవారం

# ప్రభుత్వ ఉద్యోగులకు ఈవీ వాహనాల కొనుగోలుపై 20-శాతం డిస్కౌంట్: పొన్నం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ మార్చ్ 24 ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఈవీ వాహనాల కొనుగోలుపై ప్రభుత్వ ఉద్యోగులకు 20 శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఎలక్ట్రిక్ వాహన కంపెనీలతో నేరుగా చర్చలు జరిపి ప్రత్యేక డిస్కౌంట్లు ఖరారు చేశామని చెప్పారు. ఈ పథకం ద్వారా 5 లక్షల మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగాలకు లబ్ధి చేకూరనున్నట్లు తెలిపారు. ఒక్కో కుటుంబానికి సుమారు రూ.4 లక్షల వరకు ఆదా అయ్యే అవకాశం ఉందన్నారు. ఇది కేవలం సబ్సిడీ మాత్రమే కాదు. మహీంద్రా ఎలక్ట్రిక్, ఓలా ఎలక్ట్రిక్, ఏథర్ ఎనర్జీ, గ్రావ్టన్ మోటార్స్ వంటి కంపెనీలతో నేరుగా చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయం. ఇప్పటికే 100శాతం రోడ్డు టాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు అమల్లో ఉంది. ఇకపై ప్రభుత్వ అవసరాల కోసం కూడా ఎలక్ట్రిక్ వాహనాలనే వినియోగిస్తాం. పరిశుభ్రమైన గాలి, తక్కువ ఇంధన ఖర్చులు, భవిష్యత్తు అవసరాల కోసం మెరుగైన సేవలు అందించాలనేదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి పొన్నం పేర్కొన్నారు

# డబ్బు కడుతున్నా డేటా మాయం

రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా ప్రస్తావించే ప్రతి అంశం సగటు భారతీయుడు ఆలోచనలకూ చాలా దెగ్గరగా ఉంటుంది. ఇప్పటి అనేక అంశాలపై రాజ్యసభలో ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇక తాజగా ఆయన రోజువారీ డేటా లిమిట్స్‌తో వచ్చే మొబైల్ రీచార్జ్ ప్లాన్లపై చర్చించారు. తాజాగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం చాలా టెలికాం సంస్థలు భారీగా డేటా ఇస్తున్నాయి వంటి రోజువారీ డేటా పరిమితులను అందిస్తున్నాయి. అయితే వినియోగదారులు పూర్తిగా డేటా ఉపయోగించకపోతే, మిగిలిన డేటా అర్ధరాత్రి తర్వాత పూర్తిగా రద్దవుతోంది. ఉదాహరణకు, 2ఉః ప్లాన్ తీసుకున్న వినియోగదారు 1.5ఉః మాత్రమే వాడితే, మిగిలిన 0.5ఉః డేటా పూర్తిగా పోతుంది. దీనికి రిఫండ్ లేదా రోల్‌ఓవర్ వంటి అవకాశం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

నేటి ఆధునిక యుగంలో మనిషికి గాలి, నీరు ఎంత అవసరమో, ఇంటర్నెట్ కూడా అంతే అవసరం. అయితే వినియోగదారులు డబ్బులు చెల్లించి కొనుగోలు చేసిన మొబైల్ డేటా, నిర్ణీత గడువులోగా వాడకపోతే వృథాగా పోతుంది. దీనిపై రాజ్యసభలో చర్చ జరిగింది. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతూ టెలికాం కంపెనీల ప్రస్తుత విధానాల్లో మార్పులు రావాలని డిమాండ్ చేశారు. వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా ఆయన పలు కీలక సంస్కరణలను ప్రతిపాదించారు.

ప్రస్తుతం టెలికాం రంగంలో ఉన్న అతి పెద్ద లోపాన్ని రాఘవ్ చద్దా సభ దృష్టికి తీసుకొచ్చారు. వినియోగదారులు ప్రతిరోజూ నిర్దిష్ట డేటా పరిమితి కోసం ముందుగానే డబ్బులు చెల్లిస్తున్నారు. ఉదాహరణకు ఒక వినియోగదారు రోజుకు 2జీబీ డేటా ప్లాన్ తీసుకుంటే,, అందులో కేవలం 1.5 జీడీ మాత్రమే వాడితే, మిగిలిన 0.5జీ డేటా అర్ధరాత్రి దాటగానే ఎక్స్‌పైర్ అయిపోతుంది. వినియోగదారుడు ఇప్పటికే ఆ జేటా కోసం డబ్బు చెల్లించాడు. అలాంటప్పుడు అది వృథా కావడం లేదా వెనక్కి తీసుకోవడం బాగా లేదు అని చద్దా స్పష్టం చేశారు. ఇది ఏదో అనుకోకుండా జరుగుతున్న పొరపాటు కాదని, టెలికాం కంపెనీలు కావాలనే అనుసరిస్తున్న వ్యూహాత్మక విధానమని ఆయన మండిపడ్డారు. దీని వల్ల వినియోగదారులు తాము పూర్తిగా వాడుకోలేని సామర్థ్యం కోసం పదే పదే డబ్బులు చెల్లించాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టెలికాం వినియోగదారుల హక్కులను కాపాడేందుకు రాఘవ చద్దా ప్రధానంగా మూడు ప్రతిపాదనలు తీసుకొచ్చారు.ప్రస్తుత పద్ధతిలో మిగిలిపోయిన డేటా మరుసటి రోజుకు కలవదు. అలా కాకుండా ఒక రోజు మిగిలిపోయన డేటాను మరుసటి రోజు కోటాకు జోడించలా అన్ని టెలికాం సంస్థలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీని వల్ల వినియోగదారులు తాము కొనుగోలు చేసిన ప్రతి డేటాను సద్వినియోగం చేసుకోనే వీలు ఉంటుంది. కొంతమంది వినియోగదారులు నిరంతరం తమ డేటా పూర్తిగా వాడలేపోతుంటారు. అటువంటి వారి విషంలో, నెల చివరన మిగిలిపోయిన డేటాను లెక్కించి, దాని విలువను బట్టి తదుపరి నెల రీఛార్జ్ మొత్తం తగ్గింపు ఇవ్వాలని చద్దా ప్రతిపాదించారు. ఇది వినియోగదారుల ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని అన్నారు. డేటా బదిలీ అవకాశం: డేటాను వినియోగదారుడి డిజిటల్ ఆస్తిగా భావించాలని రాఘవ్ చద్దా ఒక వినూత్న ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. మనం బ్యాంకు నుంచి డబ్బులను ఇతరులకు పంపినట్టుగానే మన దగ్గర మిగిలిపోయిన డేటాను స్నేహితులకు, లేదా బంధువులకు బదిలీ చేసుకునే వెసులుబాటు ఉండాలని కోరారు. భారత్ డిజిటల్ ఇండియా దిశగా వేగంగా అడుగులు వేస్తున్న టైంలో డిజిటల్ సేవలు అందరికీ అందుబాటులో ఉండాలని అదే సమయంలో అవి పారదర్శకంగా ఉండాలని చద్దా పేర్కొన్నారు. మీరు ఒక వస్తువు కోసం డబ్బు చెల్లిస్తే అది మీ ఆస్తి అవుతుంది. అది వాడినా వాడకపోయినా మీకే చెందాలి. డేటా విషయంలో కూడా ఇదే సూత్రం వర్తించాలి అన్నారు. కేవలం డేటా మాయమైపోవడం వల్ల టెలికాం కంపెనీలు కోట్లాది రూపాయల లాభాలను గడిస్తున్నాయని, ఇది వినియోగదారులను వంచించడమేనని అన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకొని, వినియోగదారులకు అనుకూలమైన టెలికాం విధానాలను రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సభలో పేర్కొన్నారు. వాడని డేటాకు సర్దుబాటు:వినియోగదారులు నిరంతరం తక్కువ డేటా వాడితే, మిగిలిన డేటా విలువను తదుపరి రీచార్జ్‌లో తగ్గింపు రూపంలో ఇవ్వాలని సూచించారు.వాడని డేటాను కుటుంబ సభ్యులు లేదా స్నేహితులకు పంపుకునే విధానం ఉండాలని పేర్కొన్నారు. డేటాను వినియోగదారుల "డిజిటల్ ఆస్తి"గా పరిగణించాలి అన్నారు

# ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 ఎంపీ సీట్లు 816 సీట్లుగా పెంపు

## 2029 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ కోటాను కూడా అమలు

## తెలంగాణ అసెంబ్లీకి 119 స్థానాలుండగా, ఈ సంఖ్య 2029లో 179కి చేరుతుంది



హైదరాబాద్ మార్చ్ 24 ;: త్వరలో అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను, అలాగే పార్లమెంట్ స్థానాలను కేంద్రం పెంచబోతున్న సంగతి తెలిసిందే. అటు అసెంబ్లీలలో, ఇటు పార్లమెంట్‌లో 50 శాతం సీట్లను కేంద్రం పెంచబోతుంది. అలాగే, 2029 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ కోటాను కూడా అమలు చేయనున్నారు. ఇక ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 ఎంపీ సీట్లు 816 సీట్లుగా మారుతాయి. తెలంగాణ అసెంబ్లీకి సంబంధించి 119 స్థానాలుండగా, ఈ సంఖ్య 2029లో 179కి చేరుతుంది.తెలంగాణ పర్యాటకంఅలాగే తెలంగాణలో ప్రస్తుతం 17 ఎంపీ స్థానాలుండగా, వీటి సంఖ్య 26కు చేరనుంది. ఎంపీ సీట్లకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఎన్ని స్థానాలు దక్కుతాయో చూద్దాం. యూపీలో ప్రస్తుతం ఉన్న 80 ఎంపీ సీట్లు 120కి, మహారాష్ట్రలో 48 నుంచి 72కు, పశ్చిమ బెంగాల్‌లో 42 నుంచి 63కు, బిహార్‌లో 40 నుంచి 60కి, మధ్యప్రదేశ్‌లో 29 నుంచి 44కు, రాజస్థాన్‌లో 25 నుంచి 38కి, గుజరాత్‌లో 26 నుంచి 39కి, ఒడిశాలో 21 నుంచి 32కి, ఝార్ఖండ్‌లో 14 నుంచి 21కి, అసోంలో 14 నుంచి 21కి, పంజాబ్‌లో 14 నుంచి 21కి, ఛత్తీస్‌గఢ్‌లో 11 నుంచి 17కు, హరియాణాలో 10 నుంచి 15కు, ఢిల్లీలో 7 నుంచి 11కు, జమ్మూ-కాశ్మీర్‌లో 5 నుంచి 8కి, ఉత్తరాఖండ్‌లో 5 నుంచి 8కి సీట్లు, హిమాచల్ ప్రదేశ్‌లో 4 నుంచి 6కు, గోవాలో 2 నుంచి 3 సీట్లకు పెరగనుండగా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, మిజోరం, మణిపూర్, త్రిపుర, మేఘాలయ రాష్ట్రాలు అన్నింట్లో రెండేసి సీట్లుండగా, ఇప్పుడు 3 సీట్లు అవుతాయి. అంటే కేంద్ర పాలిత ప్రాంతాలు, చిన్న రాష్ట్రాల్లో ఇప్పటిదాకా 20 ఎంపీ సీట్లుండగా, ఇకపై 30 సీట్లు అవుతాయి.ఇక దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి తెలంగాణలో 17 నుంచి 26కు, తమిళనాడులో 39 సీట్లుండగా 59కి, కర్ణాటకలో 28 సీట్లుండగా 42కు, ఏపీలో 25 సీట్ల నుంచి 38కి, కేరళలో 20 నుంచి 30కి పెరుగుతాయి. అలాగే నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు కూడా వర్తిస్తాయి. ఇప్పటివరకు లోక్‌సభలో 84 ఎస్సీ రిజర్వుడ్ సీట్లుండగా వీటి సంఖ్య 126కు పెరగనుంది. అలాగే, 47 ఎస్టీ సీట్లుండగా, 70 సీట్లకు పెరగనుంది. 2011 నాటి జనాభా లెక్కలను ఆధారంగా తీసుకుని సీట్ల సంఖ్యను కేంద్రం పెంచబోతుంది. దీనికి సంబంధించిన సవరణ బిల్లును కేంద్ర త్వరలోనే పార్లమెంట్‌లో ప్రవేశబెట్టబోతుంది.

# దేశంలో వరుసగా తగ్గుముఖం పడుతున్న బంగారం ధరలు



హైదరాబాద్ మార్చ్ 24 ;దేశంలో బంగారం ధరలు వరుసగా తగ్గుముఖం పడుతున్నాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,40,350గా ఉంది. ఇంతకుముందు రోజు రూ.14,32,90 ఉంది. అంటే ఒక్క రోజులోనే రూ.2,940 వరకు తగ్గింది. ఇరాన్‌పై దాడులను నిలిపివేస్తామంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం, రూపాయి విలువ తగ్గడం, డాలర్ బలపడటం వంటి కారణాలు బంగారం ధరలపై తీవ్ర ప్రభావం చూపాయి. సాధారణంగా డాలర్ విలువ పెరిగితే బంగారం ధరలు తగ్గుతాయి.ఇదే సమయంలో వెండి ధరలు కూడా భారీగా పతనమవుతున్నాయి. ఈ నెలలోనే బంగారం ధరలు దాదాపు 19.52 శాతం పడిపోయాయి. 1975 తర్వాత ఒక నెలలో ఈ స్థాయిలో బంగారం ధరలు పతనమవ్వడం ఇదే మొదటిసారి అని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక ఔన్స్ బంగారం ధర సుమారు 4,263 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ప్రస్తుతం వివిధ మార్కెట్లలో బంగారం, వెండి ధరలు ఈ విధంగా ఉన్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,40,350, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,27,777, 18 క్యారెట్ల బంగారం ధర రూ.1,04,544గా ఉంది.ఇక చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 14,1820, 22 క్యారెట్ల ధర రూ. 1,30,000, 18 క్యారెట్ల ధర రూ. 10,82,00, ముంబైలో ముంబై.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 14,0350, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 12,8650, 18 క్యారెట్ల బంగానం ధర రూ. 10,5260, బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 14,0350, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 12,8650, 18 క్యారెట్ల బంగారం ధర రూ. 10,526, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.14,0350, 22 క్యారెట్ల బంగారం ధర రూ.12,86,50, 18 క్యారెట్లు బంగారం ధర రూ10,52,60. వెండి కిలో ధర రూ.2,18,348గా ఉంది. నిన్నటితో పోలిస్తే దాదాపు 3.03 శాతం పతనమైంది.

# శ్రీరామనవమి కళ్యాణోత్సవానికి పటిష్ట బందోబస్తు

## భక్తుల భద్రతపైనే ప్రత్యేక దృష్టి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే





**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ మార్చి -24** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో ఈ నెల 27న జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా భారీగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులకు సూచించారు.మంగళవారం రోజున ఆలయ అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో ఆలయ పరిసరాలు, శివర్చన ప్రదేశం,పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించి పలు సూచనలు చేసారు.ఈసారి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివార్చన వేదికపై శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నా నేపథ్యంలో భక్తులకు సులభంగా, సౌకర్యవంతంగా దర్శనం కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని తెలిపారు.

భక్తుల భద్రతా దృష్ట్యా బ్యారికేడ్లు,కళ్యాణోత్సవం అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూలైన్లు,పార్కింగ్ సదుపాయాలపై , సైన్ బోర్డ్స్ పై ప్రత్యేక దృష్టి సారించి, ట్రాఫిక్ రద్దీని నియంత్రించే విధంగా ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు.భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఆలయ ఈ ఈ రాజేష్, డి.ఈ రఘునందన్, రామ్ కిషన్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

# జి.ఓ. 84కు వ్యతిరేకంగా 25 న అవుట్డోర్ మీడియా తెలంగాణ అసెంబ్లీ ముట్టడి




హైదరాబాద్ మార్చ్ 24 తెలంగాణ అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ (టామీా) హైదరాబాద్ నగరమంతటా విస్తృత స్థాయిలో ప్రజల దృష్టిని ఆకర్షించే అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ క్రమంలో మెట్రో పిల్లర్లు మరియు హోర్డింగ్స్పై ప్రధాన సందేశాలను ప్రదర్శిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మరియు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి దృష్టిని ఆకర్షించేందుకు చర్యలు చేపట్టింది. ఈ ప్రదర్శనల ద్వారా "హోర్డింగ్స్ను కాపాడండి" అనే నినాదంతో పాటు జి.ఓ. నం. 84ను పునర్విమర్శించాలని డిమాండ్ చేస్తూ వవ నెల 25 న అసెంబ్లీ ముట్టడి కి పిలుపునిచ్చింది .ప్రస్తుత విధానం అవుట్డోర్ ప్రకటన రంగానికి తీవ్ర ముప్పుగా మారుతుందని, ఈ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న దాదాపు లక్షమంది ఉపాధిపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశముందని సంఘం ఆందోళన వ్యక్తం చేసింది.ఇంకా తమ నిరసనలను మరింత ఉద్ధృతం చేస్తూ, రాబోయే రోజుల్లో తెలంగాణ అసెంబ్లీ సమీపంలో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు టామీా ప్రకటించింది. జి.ఓ. నం. 84ను పూర్తిగా రద్దు చేయాలని లేదా సవరణలు చేయాలని తమ డిమాండ్ను మరింత బలంగా వినిపించనున్నట్లు తెలిపింది.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం ఐదు రోజుల ఓరంటేషన్లో వార్డు సభ్యులు అందరూ పాల్గొనాలి అంటున్న ఎంపీడీవో



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 24(ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం,తేది. 25/3/26,26/3/26,28/3/26 మరియు 30/3/26 నుండి 31/3/26 వరకు సమయం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఐదు రోజులు అన్ని గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు ట్రేనింగ్ కార్యక్రమం కలదు మండలంలోని గ్రామల వార్డు సభ్యులు 1పట్లూర్2 దారులపల్లి 3 ఘనపూర్ 4 గుండ్ల మర్పల్లి 5 జంషద్పూర్ 6 కొశేట్పల్లి 7 మల్లికార్జునగిరి8 మొగిలి గుండ్ల9 నర్సాపూర్ పెద్ద తాండ10 నర్సాపూర్11 పంచలింగాల్,12 బి ల్కల్ 13 తుమ్మలపల్లి 14 రాంపూర్ 15 పిల్లిగుండ్ల గ్రామాలకు పట్లూర్,రైతు వేదికలో ట్రైనింగ్ నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు అదేవిధంగా 1 మర్పల్లి 2 బు చ న్ పల్లి 3 దామాసాపూర్ 4 గుర్రం గట్టు 5 కల్ కూడా 6 కోత్ల పూర్ 7 కోటమర్పల్లీ 8 రావులపల్లి 9 షాపూర్ 10 సిరిపూర్ 11 వీర్లపల్లి 12 కుదు గుంట 13 తిమ్మాపూర్ 14 పెద్దాపూర్, మర్పల్లి రైతు వేదిక యందు ట్రైనింగ్ నిర్వహించడం జరుగుతుంది అని గ్రామల సభ్యులు పాల్గోని ఐదు రోజుల ఓరంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలనిఎంపీడీవో తెలిపారు

# ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలి యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి జిల్లా రెవిన్యూ అధికారి చంద్రావతి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 24:**గృహాలకు శాశ్వత విద్యుత్ పరిష్కారానికి, పర్యావరణ మేలు కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలి యోజన పథకం కు సంబంధించిన ప్రచారానికి గాను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవిన్యూ అధికారి చంద్రావతి కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రచార వాహనాన్నిజెండా ఊపి ప్రారంభించినారు.

కోటి కుటుంబాలకు లబ్ది చేకూర్చేందుకు లక్ష్యంగా ఏర్పాటైన ఈ పథకం క్రింద గృహ వినియోగదారులు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంటు ను ఏర్పాటు చేసుకుని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొందవచ్చుని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఈ పథకాన్ని విస్తృతంగా వినియోగించుకుని విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవాలని, ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు హెల్ప్ డెస్క్ 080-46733622, 46733633 అందుబాటులో ఉంటుందని, టారిఫ్, సబ్సిడీ, అదనపు ఆదాయం లాంటి ఇతర వివరాలకు www.pmsuryaghar.gov.in వెబ్సైటు ద్వారా తెలుసుకోవచ్చని రెనెవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజర్ వేణుగోపాల్ తెలిపినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివ రావు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి శేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ ఓం ప్రకాష్, విలాస్ రావు, ఆనంద్, సంతోష్, మోహమ్మద్ మజర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పేరుతో కాంగ్రెస్ మోసం -- బీజేపీకి సవాల్ హాస్యాస్పదం

## కామారెడ్డి డిక్లరేషన్ వాగ్దానాలు గాల్లోనే

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,తాడూరి శ్రీనివాస్



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 24:** ఈ రోజు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

ఎంబీసీ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కి గాంధీ భవన్లో ఒక పార్టీ పదవి ఇచ్చి, దాన్ని పెద్ద మంత్రి పదవి ఇచ్చినట్టుగా ప్రమాణ స్వీకారం చేస్తున్నట్టు డ్రామా చేశారు. అదే సమయంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బీసీల ఛాంపియన్ అయిన బీజేపీని సవాలు చేయడం చూస్తే నిజంగా హాస్యాస్పదంగా, వింతగా ఉంది.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట పెద్దగా హామీలు ఇచ్చి, గద్దెనెక్కాక బీసీలను నమ్మించి నయవంచన చేసింది కాంగ్రెస్సే కదా అని విమర్శించారు. బీసీల సంక్షేమానికి ప్రతి సంవత్సరం రూ. 20,000 కోట్లు చొప్పున ఐదేళ్లలో రూ. లక్ష కోట్లు కేటాయిస్తామని గొప్పగా చెప్పారు.అలాగే ఎంబీసీ కులాల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, మంత్రి పదవి ఇస్తామని నమ్మబలికి ఇప్పుడు అమలు చేయకుండా మోసం చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి పదవి గురించి మాట్లాడటం ప్రజలను మభ్యపెట్టడమే.

గత 50 ఏళ్లుగా ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలించింది. ఏనాడు ఒక్క బీసీని ముఖ్యమంత్రిని చేయలేకపోయారు. ఇప్పుడు పీసీసీ అధ్యక్షుడిగా వచ్చి బీసీ ముఖ్యమంత్రి చేస్తామని చెప్పడం,ఇది ప్రజలను మోసం చేయడమే.

ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సీఎం కుర్చీ తనదేనని, పదేళ్లు తనే ముఖ్యమంత్రి అంటున్నారు. మరోవైపు మహేశ్ కుమార్ గౌడ్ వేరేలా మాట్లాడుతున్నారు.అసలు మీ పార్టీలోనే ఒక క్లారిటీ లేదు. మీకు నిజంగా ఆ సీటు మీద ఆశ ఉంటే వెళ్లి రాహుల్ గాంధీని ఒప్పించి వచ్చి కూర్చోండి. దమ్ముంటే చేసి చూపించండి అని సవాల్ విసిరారు.

పీసీసీ అధ్యక్షుడిగా ఉండి కూడా మహేశ్ కుమార్ గౌడ్ నామినేటెడ్ చైర్మన్లను వేయలేకపోతున్నారు. కుల సంఘాల ఫెడరేషన్ చైర్మన్లను కూడా నియమించలేకపోతున్నారు. అలాంటి పరిస్థితిలో తెలంగాణ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి అవుతారని మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడటం హాస్యాస్పదం. బిజెపి పై విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు.

కామారెడ్డి డిక్లరేషన్లో సంవత్సరానికి 20 వేల కోట్లు బీసీలకు ఇస్తామని చెప్పారు. మూడు సంవత్సరాలు గడిచాయి. అంటే 60 వేల కోట్లు ఇవ్వాలి. కనీసం కొంతైనా ఇచ్చారా? ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇదే మీ కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపం.ఇంకా మీరు 42% రిజర్వేషన్ అంటారు. అమలు చేయలేకపోయారు. క్యాబినెట్లో జనాభా ప్రాతిపదికన అవకాశాలు ఇచ్చారా? ఇవ్వలేదు. మాటల్లో గొప్పగా చెప్పినా, అమలు మాత్రం కనిపించడం లేదు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చే హామీలు అన్నీ కూడా బౌన్స్ అయ్యే చెక్కుల్లాంటివి. ప్రజలను మోసం చేయడమే రాజకీయంగా మారింది.

బీసీలకు నిజంగా న్యాయం చేసే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే. ఈ దేశానికి బీసీ ప్రధానమంత్రిని ఇచ్చింది బిజెపి. బీసీలకు గవర్నర్లు, కేంద్ర మంత్రులు, రాజ్యసభ సభ్యులు చేసిన పార్టీ కూడా బిజెపి. కేంద్రంలో బీసీ కమిషన్కు రాజ్యాంగబద్ధ హోదా ఇచ్చింది కూడా మోదీ ప్రభుత్వమే.

కాంగ్రెస్ మాత్రం బీసీల ముసుగులో ముస్లిం రిజర్వేషన్లు తీసుకువచ్చి బీసీల హక్కులను దెబ్బతీస్తున్నారు. ఇది కూడా ప్రజలు గమనిస్తున్నారు. చేనేత కార్మికులు, నాయీబ్రాహ్మణులు, రజకులు, కుమ్మర, వడ్డెర, పూసల వంటి వర్గాలకు ఏం చేశారు? గురుకులాల్లో పిల్లలకు సరిగ్గా ఆహారం కూడా అందించడం లేదు. బీసీ కార్పొరేషన్లు నిధుల లేక నిలిచిపోయాయి.

గత ప్రభుత్వంలో జరిగిన గొర్రెల పంపిణీ స్కాంతో పాటు ఇతర పథకాలలో జరిగిన అవకతవకలపై కూడా చర్యలు తీసుకోవడం చేతకావడం లేదు. బీఆర్ఎస్ను చూసి భయపడుతూ, కాంగ్రెస్ కూడా మాటలకే పరిమితం అవుతోంది. కానీ ఈ రెండు పార్టీలను ప్రజలు తిరస్కరిస్తున్నారు .

ఈరోజు తెలంగాణలో ప్రజలు స్పష్టంగా నిర్ణయం తీసుకున్నారు.రాబోయేది బిజెపి ప్రభుత్వమే. బీసీలకు నిజమైన న్యాయం చేయగలిగేది బిజెపి మాత్రమే.

మహేష్ కుమార్ గౌడ్, మీకు నిజంగా ముఖ్యమంత్రి కావాలనే ఆశ ఉంటే ప్రయత్నం చేయండి. కానీ భారతీయ జనతా పార్టీకి సవాలు చేసే ముందు, మీ పార్టీ ఆచరణపై ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.

# త్వరలో ఓటర్ ప్రత్యేక సవివర సవరణ అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 24:**ఓటర్ లిస్ట్ ప్రక్షాళన లో భాగంగా ఎన్యుమరేషన్ ఫారం లు బూత్ లెవెల్ ఆఫీసర్ ఇంటింటికి తిరిగి అందచేస్తారని మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సవివర సవరణ అవగాహన కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలియజేశారు.

ముందస్తు శిక్షణలో భాగంగా లీడర్షిప్ ఒ మొటివేషన్ ట్రైనర్స్ ERO, AERO , వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు లకు ECINET/BLO యాప్ వాడకంలోని మెలుకువలను, సాంకేతిక అవగాహన కల్పించారు.



నియోజకవర్గం వారీగా సూపర్వైజర్స్ , బూత్ లెవెల్ ఆఫీసర్స్ , రాజకీయ ప్రతినిదులు లకు రెండు రోజుల పాటు ఓటర్ ప్రత్యేక సవివర సవరణ (SIR) శిక్షణ కార్యక్రమం నిర్వహించబడతుందని, ఈ శిక్షణ అనంతరము బూత్ లెవెల్ ఆఫీసర్స్ ఇంటింటికి తిరిగి ఓటర్ వివరాలను సేకరిస్తారని తద్వారా నిజమైన ఓటర్లు గుర్తించబడతారు అని అన్నారు

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రావతి, ఆర్డిఓలు రాజేశ్వర్ రావు,శ్యామసుందర్, డిఎల్పిఓ తిరుమలేశ్ , రవీంద్ర చారీ, తహశీలదర్లు, డిప్యూటీ తహశీలదర్లు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.



**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ మార్చి -24** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ను మంగళవారం జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు.కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, పెండింగ్లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు.ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ (విపిఓ) వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, వార్డులు, గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులపై ఆలస్యం చేయకుండా బాధితులకు తక్షణ స్పందన ఇవ్వాలని తెలిపారు.పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డయల్ 100 కాల్స్కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకోవాలని బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ వాహన సిబ్బందిని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు.నేరాల నివారణలో భాగంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పెంచాలని,కీలక ప్రదేశాల్లో మరిన్ని కెమెరాలు అమర్చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా విజిలెన్స్ ఎస్పీ



**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ మార్చి -24** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విజిలెన్స్ ఎస్పీ శ్రీ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు.

ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి స్వామివారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదాన్ని వారికి అందజేశారు.

# నిరంతర యజ్ఞంలా సీఎం కప్

## క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తాం..తెలంగాణ మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తాం

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి ముగింపు వేడుకల్లో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి




హైదరాబాద్ మార్చ్ 24 ;తెలంగాణ మట్టి లోని మాణిక్యాల క్రీడా ప్రతిభను సానపెట్టేందుకే సీఎం కపూర్ పోటీ నిర్వహించామని ఇది ఒక నిరంతర కార్యక్రమంలో గా కొనసాగిస్తామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈరోజు ఎల్బీ ఇండోర్ స్టేడియంలోరెండవ విడత సీఎం కప్ పోటీల ముగింపు ఉత్సవాలు రాష్ట్ర స్థాయి వివరాలు ఛాంపియన్షిప్ టీమ్లకు ప్రొసీల బహుకరణ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న మట్టిలో మాణిక్యాలను గుర్తించేందుకే రెండు విడతలుగా సీఎం క పోటీలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఒక నిరంతర ప్రక్రియ లాగా దీనిని ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని తెలిపారు.క్రీడల్లో విజయం సాధించాలంటే కేవలం ప్రభుత్వ ప్రోత్సాహం మాత్రమే క్రీడాకారులకు కృషి పట్టుదల ఉండాలని అప్పుడు మాత్రమే క్రీడాకారులు చాంపియన్లుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు.

యువ క్రీడాకారులకు సైనా నెహ్వాల్ వంటి క్రీడాకారుల జీవితం స్ఫూర్తి కావాలని ఆయన అన్నారు.సీఎం క పోటీలో పాల్గొన్న క్రీడాకారుల ప్రతించి వారికిస్పోర్ట్స్ స్కూల్లో అకాడమీ లలో అవసరమైతే ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు.స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ,

తెలంగాణ క్రీడా ప్రతిభ గుర్తింపు కొరకే సీఎం కప్ పోటీలు ర్వహిస్తున్నామని, ఇది నిరంతరం జరిగే ప్రక్రియ లాగా ముందుకు వెళ్తామని తెలిపారు.క్రమశిక్షణ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు, ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం కప్ పోటీల విజయవంతంలో క్రీడా సంఘాల భాగస్వామ్యం ఎంతో ఉందని, ఎన్నో ప్రభుత్వ శాఖలు విభాగాలు సహకారం వల్లనే పోటీలు విజయవంతంగా కొనసాగాయని తెలిపారు.మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి మాట్లాడుతూ, సీఎం క పోటీలలో దాదాపు 5 లక్షల 40 వేల మంది క్రీడాకారులు ఆన్లైన్లో నమోదు చేసుకోగా, వారి సంపూర్ణ సమాచారాన్ని క్రీడా అవసరాలకు అనుగుణంగా క్రోడీకరిస్తున్నామని తెలిపారు.

**ఓవరాల్ ఛాంపియన్ గా అదిలాబాద్**

గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా రాష్ట్రస్థాయి ఐదుఅంచల్లో కొనసాగిన ఈ పోటీల్లో అది ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జట్టు ఓవరాల్ ఛాంపియన్ గా నిలబడగా, రెండో స్థానంలో రంగారెడ్డి జిల్లా మూడో స్థానంలో కరీంనగర్ జిల్లా నిలిచాయి.విజేతలకు మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి సైనా నెహ్వాల్ సోని బాలాదేవిలు ట్రోఫీలు అందజేశారు. సీఎం కప్ పోటీల విజయవంతంకి కృషిచేసిన వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థలకు స్పోర్ట్స్ అథారిటీ ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికలను బహూకరించింది.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల డివైఎస్ఓ లు, క్రీడా సంఘాల ప్రతినిధులు స్పోర్ట్స్ అథారిటీ కోచులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాసులు కురిపిస్తున్న ఎర్ర బంగారం



గుంటూరు, మార్చి 24 తెలుగు రాష్ట్రాల్లో పండించే మిరప పంటకు ప్రపంచ స్థాయిలో గిరాకీ ఎక్కువే. నాణ్యతతోపాటు మంచి రంగు, రుచి, ఘాటు వీటికి ఉంటుంది. అయితే మిరప రైతులకు గిట్టుబాటు ధర దొరక్క యేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి నష్టాలు చూసేవారు. దీంతో నష్టాల బాధలు భరించలేక చాలా మంది రైతులు మిరపను సాగుచేయలేమంటూ చేతులెత్తేశారు. ఇక మరికొంతమంది రైతులు చేస్తున్న సాగు విస్తీర్ణంను తగ్గించుని కొద్ది మొత్తంలో మాత్రమే మిరప పంటను పండిస్తున్నారు. అయితే ఈ ఏడాది మాత్రం మిరప పంట రైతులకు కనీవినని రీతిలో కాసులు కురిపించనున్నాయి. అందుకు కారణం మార్కెట్లో మన ఎర్రబంగారానికి ధరలు ఆశాజనకంగా ఉండటమే.ముఖ్యంగా ఏపీలో జనవరి నుంచి మిర్చి ధరల్లో క్రమ క్రమంగా పెరుగుదల కనిపించింది. క్వింటాలుకు సగటున రూ.20 వేల వరకు ధర లభిస్తోంది. జనవరి నుంచి ఇప్పటి వరకు సగటున క్వింటాలుకు రూ.5 వేలకు పైగానే ధర పెరిగింది. మిర్చికి డిమాండ్ పెరగడంతో వ్యాపారులు నేరుగా గ్రామాలకు చేరుకుని మధ్యవర్తుల జోక్యం లేకుండానే రైతుల వద్ద నుంచి పంట కొనుగోలు చేస్తున్నారు. దీంతో గత నాలుగైదేళ్లుగా నష్టాలను చూసిన మిర్చి రైతులకు తాజా ధరలు ఉపశమనం అందించాయి. మార్కెట్లో మంచి ధర పలకడంతో ప్రస్తుతం శీతల గోదాముల్లో నిల్వ చేసిన సరకు కొద్ది కొద్దిగా తగ్గడం మొదలైంది. ఇక గుంటూరు మార్కెట్ యార్డుకు గత వారంలో 1.29 లక్షల బస్తాల మిరప రాగా.. ఇందులో ఏకంగా 1.26 లక్షల బస్తాల వరకు అమ్ముడయ్యాయి. అయితే మిర్చి సాగు ఈసారి ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే కాదు.. కర్ణాటక, తెలంగాణ, గుజరాత్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో సైతం తగ్గింది.ఉత్పత్తి తగ్గడంతో డిమాండ్ పెరిగినట్లైంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్?లో డిమాండ్ అధికంగా ఉండటంతో జనవరి నెల నుంచే ధరల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. గతేడాది క్వింటాల్ మిర్చి కేవలం రూ. 10 వేలలోపు మాత్రమే పలికింది. ఈ సారి రూ.20 వేలకు పైగానే ధర పలుకుతోంది. తేజ మిర్చి ధర జనవరి, ఫిబ్రవరిలో రూ.15 వేలు ఉంటే ప్రస్తుతం ఏకంగా రూ.19,500కు చేరుకుంది. తాలు రకం కూడా క్వింటాలు ధర రూ.10 వేలకు పైగానే పలుకుతుంది. ఇలా జనవరి నెల నుంచే అన్ని రకాల మిర్చీకి ధరల్లో ఘననీయమైన పెరుగుదల కనిపించింది. పంటలు 50 శాతం తగ్గడం, గోదాముల్లో మిర్చీ నిల్వలు తక్కువగా ఉండటంతో వ్యాపారులు పోటీపడి మరీ పంటను కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్?లో ధరలు ఊపందుకోవడంతో రైతులు మిర్చి పంట కోతలు కోసిన వెంటనే త్వరితగతిన ఆరబెట్టి మార్కెట్‌కు తరలిస్తున్నారు. అన్ని ఖర్చులూ కలుపుకుని ఎకరాకు రూ.4 లక్షల వరకు పంట ఉత్పత్తి వ్యయం అవుతోంది. ఎకరానికి 25 క్వింటాళ్ల దిగుబడి వస్తే సగటున క్వింటాలుకు రూ.18 వేలు వేసిన పాతిక క్వింటాళ్లకు రూ. 4.50 లక్షల వరకు చేతికొచ్చే అవకాశం ఉంది.

**రైతులకు ఆనందం**

వరుసగా నష్టాలు రావడంతో ఇక సాగు చేయడం తమ వల్ల కాదంటూ కొందరు మిరప సాగు చేయలేదు. ఇది కాస్త కలిసి వచ్చింది. జనవరి ప్రారంభం వరకు నామమాత్రం ధరలు ఉన్నా.. కొత్త సంవత్సరం నుంచి మిరప ధరలు పైపైకి చేరాయి. ప్రస్తుతం క్వింటాల్ మిరపకు సగటున రూ.20 వేల ధర పలుకుతోంది. జనవరికి నేటికి ధరను పోలిస్తే.. సుమారు 5 వేల రూపాయల వరకు పెరిగింది. ప్రస్తుతం మిరపకు డిమాండ్ బాగా ఉండటంతో.. వ్యాపారులు గ్రామాలకు వెళ్లి నేరుగా రైతుల వద్ద నుంచి మిరప కొనుగోలు చేస్తున్నారు. తాజా పరిణామంతో గత ఐదేళ్లుగా మిరప సాగుతో నష్టాలు చవి చూసిన రైతులు ఈసారి లాభాలను కళ్ల చూస్తున్నారు.మిర్చికి ప్రస్తుతం ఎంత డిమాండ్ ఉందంటే.. గత మంగళవారం గుంటూరు మార్కెట్ యార్డుకు 1.29 లక్షల బస్తాల మిర్చి రాగా, 1.26 లక్షల బస్తాలు అమ్ముడుపోయాయి. దీన్ని బట్టి మిర్చికి డిమాండ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా మిరప సాగు తగ్గిపోయింది. అటు అంతర్జాతీయ మార్కెట్ లో మిర్చికి మంచి డిమాండ్ ఉండటంతో.. ఈ సంవత్సరం జనవరి నుంచి మిర్చి ధర క్రమంగా పెరుగుతూ వస్తోంది. గతేడాది ఇదే సమయానికి రూ.10 వేలకు అమ్ముడుపోయిన మిర్చికి ఇప్పుడు రూ.20 వేల ధర పలుకుతోంది.సన్న రకాలకు డిమాండ్ బాగా పెరిగింది. దీంతో ఈ సంవత్సరం జనవరి, ఫిబ్రవరిలో రూ.15 వేలు ఉన్న తేజ మిర్చి క్వింటాల్ ధర ప్రస్తుతం రూ.19,500కు చేరింది. తాలు ధరలు క్వింటాలుకు రూ.10 వేలకు పైనే ఉన్నాయి. ధరలు ఆశాజనకంగా ఉండటంతో రైతులు మిరప కోసిన వెంటనే ఆరబెట్టి అమ్మేస్తున్నారు.ఇదిలా ఉంటే ఈ సంవత్సరం మిరప సాగుకు పెట్టుబడులు భారీగా పెరిగాయి. అన్ని ఖర్చులూ కలిపి ఎకరాకు రూ.4 లక్షల వరకు ఖర్చు అవుతుందంటున్నారు అన్నదాతలు. ఎకరాకు 25 క్వింటాళ్ల దిగుబడి వస్తే.. సగటున క్వింటాలుకు రూ.18 వేల ధర లభిస్తే.. అప్పుడు రూ.4.50 లక్షల వరకు చేతికొస్తోందని తెలిపారు.

# రాజ్యసభకు యనమల, సానా

కాకినాడ, మార్చి 24 కూటమిలో రాజ్యసభ రేసు ఆసక్తికరంగా మారింది. త్వరలో ఏపీలో నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ కాబోతున్నాయి. దీంతో పెద్దల సభ రేసులో..తెలుగు తమ్ముళ్లు పెద్ద క్యూ కట్టారు. పైరవీల పర్వం నెక్స్ట్ లెవల్‌కు చేరుకుంది. నాలుగు స్థానాల సీట్లలో టీడీపీకి రెండు, జనసేన, బీజేపీకి చెరో సీటు దక్కే అవకాశం ఉంది. టీడీపీకి దక్కే రెండింటిలో గతేడాది ఎన్నికైన సానా సతీష్ ఏడాదిన్నరలోనే పదవీ విరమణ చేస్తుండటంతో ఆయనకు మళ్లీ రెన్యూవల్ చేస్తారని పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతో టీడీపీకి కొత్తగా దక్కేది ఒక్క సీటేనన్న అంచనాలు ఉన్నాయి.ఆ ఒక్క సీటు కోసం టీడీ జనార్ధన్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఆయన సీఎం చంద్రబాబు రాజకీయ కార్యదర్శిగా ఉన్నారు. టీడీపీ మాజీ పొలిట్ బ్యూరో మెంబర్, గతంలో ఎమ్మెల్సీ. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో టీడీ జనార్ధన్‌ను రాజ్యసభకు పంపితే..ఢిల్లీ పనులన్నీ చక్కబెడతారని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే టైమ్‌లో మరో సీనియర్ లీడర్ యనమల రామకృష్ణుడు రాజ్యసభ బెర్త్ కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.తెలుగుదేశం పార్టీ పుట్టిన దగ్గర నుంచి యనమల రామక్రిష్ణుడు పార్టీలో ఉన్నారు. 1983లోనే ఆయన ఎమ్మెల్యేగా గెలిచి..ఎన్టీఆర్ మంత్రి వర్గంలోనే కీలక మంత్రి పదవులు నిర్వహించారు. ఇక చంద్రబాబు హయాంలో స్పీకర్‌గానే కాకుండా ఆర్థిక మంత్రిగా సుదీర్ఘ కాలం పనిచేస్తూ ఎన్నో బడ్జెట్లను ప్రవేశపెట్టారు. పన్నెండేళ్ల పాటు ఎమ్మెల్సీగా ఉన్నారు. అయితే యనమల చిరకాల కోరిక రాజ్యసభకు వెళ్లాలని. దశాబ్ద కాలంగా ఆయన పెద్దల సభకు వెళ్లాలని ఆశపడుతున్నారు. కానీ ఇప్పటివరకు అవకాశం లేదు.ఇప్పుడా ఆ ముహూర్తం దగ్గర పడిందా అంటే అవుననే ప్రచారం జరుగుతోంది. అయితే సానా సతీష్‌కు రెన్యూవల్ చేయగా..మిగిలిన సీటును సీనియర్లలో ఎవరికో ఒకరికి ఇవ్వాలని చంద్రబాబు ఫిక్స్ అయినట్లు టాక్. పైగా ఆ సీటు బీసీలకు ఇస్తారని అంటున్నారు. ఈ రెండు ఈక్వేషన్స్ బట్టి చూస్తే యనమల స్వీట్ న్యూస్ పక్కా అన్న మాట బలంగా వినిపిస్తోంది. గతేడాది మార్చిలోనే ఆయన ఎమ్మెల్సీ పదవి గడువు ముగిసింది. దీంతో పెద్దాయనకు సముచితమైన గౌరవం దక్కాలంటే కచ్చితంగా రాజ్యసభకు పంపడమే బెటర్ అని పార్టీ పెద్దలు భావిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.యనమల చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు. అంతరంగికుడిగా మెలుగుతారు కూడా. ఇద్దరూ సమ వయస్కులు. ఇద్దరూ రాజకీయంగా కలసి మెలసి ఉంటూ టీడీపీలో కీలక దశకు చేరుకున్నవారు. దాంతో చంద్రబాబు తన మిత్రులకు..పైగా సీనియర్లకు గౌరవనీయమైన స్థానం కల్పించే యోచనలో ఉన్నట్లు చెబుతున్నారు. గతేడాది సీనియర్ లీడర్ అశోక్ గజపతి రాజుకు గోవా గవర్నర్‌గా అవకాశం దక్కింది. ఇప్పుడు మరో సీనియర్ నేత యనమల వంతు వచ్చిందని..ఆయనకు రాజ్యసభ సీటు రిజర్వ్ అయిందని చెబుతున్నారు. త్వరలోనే చంద్రబాబు నోట యనమలకు గుడ్ న్యూస్‌ను వినిపించబోతున్నారని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది.అయితే ఈ మధ్యే యనమల అల్లుడు, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ డ్రగ్స్ కేసులో ఇరుక్కోవడం పెద్ద రచ్చగా మారింది. ఆ ఎఫెక్ట్‌తో యనమల అవకాశాలు ఏమైనా పోతాయా అనే ప్రచారం నడుస్తుండగా..అలాంటిదేమీ లేదని అంటున్నారు.

యనమల టీడీపీ పుట్టినప్పటి నుంచి నిబద్ధతతో పార్టీకి సేవ చేస్తున్న లీడర్. ఆయన అనుభవం, పార్టీకి చేసిన సేవ లెక్కలోకి వస్తాయని చెబుతున్నారు. మొత్తానికి యనమల పెద్దల సభలోకి అడుగు పెట్టాలన్న కోరిక మరో రెండు నెలలలో తీరిపోతుందని అంటున్నారు. లాస్ట్ మినిట్ ఏమైనా మార్పులు చేర్పులు జరుగుతాయా? లేక యనమలకు బెర్త్ పక్కానా అనేవి చూడాలి.

# యుద్ధం బూమ్ రాంగ్ అయిందా

న్యూఢిల్లీ, మార్చి 24, (న్యూస్ పల్స్) పశ్చిమాసియాలో అగ్గి రాజేసిన అమెరికా రాంగ్ స్టెప్ వేశామా అని ఇప్పుడు మదన పడుతోంది. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై చేస్తున్న యుద్ధం 223 రోజులు అయినా కొలిక్కి రాలేదు. కానీ తాత్కలికంగా బ్రేక్ ఇచ్చారుసుదీర్ఘంగా కొనసాగుతోంది. ఇంకా ఎంతకాలం కొనసాగుతుందో తెలియడం లేదు. మ23 రోజుల తర్వాత కూడా ఇరాన్ తన దాడులను తగ్గించడం లేదు. ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లోని అమెరికా బేస్‌లను టార్గెట్ చేస్తోంది. దీంతో అగ్రరాజ్యం తీవ్రంగా నష్టపోతోంది. యుద్ధం ప్రారంభమైన మొదటి రెండు వారాల్లోనే అగ్రరాజ్యం రూ.7,520 కోట్లు నష్టపోయినట్లు బీబీసీ, సీఎస్ఐఎస్(సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్) నివేదికలు వెల్లడించాయి. ఇటువంటి దాడులు అమెరికా రక్షణ సాంకేతికత లోపాలను, ఇరాన్ ఆయుధ శక్తిని ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశం చేశాయి.ఇరాన్ దళాలు జోర్డాన్, ఇరాక్, సిరియాలో ఉన్న అమెరికా సైనిక ప్రాంతాలను లక్ష్యంగా దాడులు చేశాయి. అమెరికా ప్యాట్రియట్, థాడ్ వ్యవస్థలను అధిగమించే వేగవంతమైనహైపర్‌సోనిక్ క్షిపణులతో ఇరాన్ దాడిచేసింది. తక్కువ ఎత్తులో ప్రయాణించి రాడార్‌లను మోసం చేసే షాహెద్?136 డ్రోన్‌లతో అమెరికాకు ఎక్కువ నష్టం కలిగించింది. ఇరాన్ జరిపిన దాడుల్లో 20 విజయవంతమయ్యాయి. జోర్డాన్‌లో అల్ ? ఉదేస్‌కు సమీపంలో రాడార్ వ్యవస్థలు పూర్తిగా కుప్పకూలాయి.ఇరాన్ జరిపిన దాడుల్లో అమెరికాకు చెందిన థాడ్ రాడార్ ధ్వంసమైంది. దీంతో రూ.4,200 కోట్లు నష్టపోయింది. జోర్డాన్ ప్రధాన యూనిన్ నాశనమైంది. పునరుద్ధణకు రెండేళ్లు పట్టే అవకాశం ఉంది. ఇక ఇతర రక్షణ పరికరాలు ధ్వంసం కావడంతో రూ.1,800 కోట్లు నష్టపోయింది. వాహనాలు, ఇతర ఆస్తులు దెబ్బతినడంతో మరో రూ.1,520 కోట్లు నష్టం జరిగింది.ఈ దాడులు అమెరికా రక్షణ బడ్జెట్‌ను 20% పెంచేలా చేయవచ్చు.

# మళ్లీ రంగంలోకి ప్రశాంత్ కిషోర్

గుంటూరు, మార్చి 24 2019 ఎన్నికల్లో వైసీపీ సాధించిన ప్రభంజన విజయంలో ప్రశాంత్ కిశోర్ వ్యూహాలు ఎలా సక్సెస్ అయ్యాయో రాష్ట్రంలో అందరికీ తెలిసిందే. అయితే 'రావాలి జగన్ - కావాలి జగన్' నినాదం అప్పట్లో ఏపీని ఊపేసింది. ఊరూరా వైసీపీ జెండా రెపరెపలాడింది. అయితే 2024 ఎన్నికల సమయంలో మాత్రం వైసీపీ చతికిలపడింది. ఇందుకు పీకే దూరమవ్వడమే కారణం. కేవలం ఐప్యాక్ (ఎ-ఖంఅ) టీమ్‌తోనే జగన్ ఎన్నికలకు వెళ్లడంతో అత్యంత దారుణమైన పరాభవాన్ని మూటగట్టుకున్నారు. జగన్ 175 అంచనాలన్నీ తలకిందులయ్యాయి. ఘోర పరాజయాన్ని చవిచూశారు. అయితే ఇప్పుడు పార్టీని మళ్ళీ గాడిలో పెట్టేందుకు జగన్ ప్రయత్నం చేస్తున్నారు. తన పాత మిత్రుడు పీకే వైపు చూస్తున్నట్లు పొలిటికల్స్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది.కాగా 2024 ఎన్నికల ఫలితాలకు ముందు ప్రశాంత్ కిషోర్ చేసిన కొన్ని వ్యాఖ్యలు అప్పట్లో ఏపీ రాజకీయాల్లో తీవ్ర దుమారాన్ని రేపాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి తప్పదని కుండబద్దలు కొట్టారు. అంతేకాదు ఆ అంచనాలే నిజం అయ్యాయి. దీంతో వైసీపీ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొంది. ప్రస్తుతం పార్టీ కార్యక్రమాలతో జగన్ ప్రజల్లోకి వెళ్తున్నా ఆశించిన స్థాయిలో ఫలితం కనిపించడంలేదని ఆయన భావిస్తున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పీకే వంటి బలమైన వ్యూహకర్త మళ్లీ అవసరమని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు 2029 లక్ష్యాన్ని ఛేదించేందుకు మూడేళ్ల ముందే నుంచి వ్యూహాలు సిద్ధం చేస్తున్నారని, ఇందులో భాగంగానే పీకేతో జగన్ సంప్రదింపులు చేస్తున్నారనే ప్రచారం రాష్ట్రంలో జోరుగా జరుగుతోంది.ప్రస్తుతం ప్రశాంత్ కిశోర్ బీహార్‌లో జన్ సూరాజ్ పార్టీ పెట్టి ఆ ప్రయాణంలో బిజీగా ఉన్నారు. గతంలో ఆయన 'నేను వ్యూహకర్త బాధ్యతల నుంచి తప్పుకున్నాను' అని ప్రకటించారు. కానీ జగన్‌తో ఉన్న పాత పరిచయం కారణంగా వీరి కలయిక మళ్లీ సాధ్యమేననే విశ్లేషణలు జరుగుతున్నాయి. ఐప్యాక్ టీమ్ క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పని చేస్తే మళ్లీ విజయవంతమైన ఫలితాలు ఉంటాయని, అటు క్యాడర్‌లోనూ కొత్త ఉత్సాహం వస్తుందని వైసీపీ అగ్రనేతలు భావిస్తున్నారని తెలుస్తోంది.రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరనే సామెత ఉండనే ఉంది. ఈ ప్రకారం జగన్, పీకే మళ్ళీ చేతులు కలిపితే రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు జరగుతాయి. 2024 ఓటమి నుంచి పాఠాలు నేర్చుకున్న జగన్.. మళ్లీ పీకే సలహాలు తీసుకుని సరికొత్త 'జగన్ 2.0' వ్యూహాన్ని ఎలా అమలు చేస్తారో చూడాలి.

# తెలంగాణకు ప్రధాని నరేంద్ర మోడీ...

హైదరాబాద్, మార్చి 24, ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్ మొదటి వారంలో తెలంగాణలో పర్యటించనున్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు, మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసేందుకు హైదరాబాద్‌కు రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా నగరంలో నిర్వహించే ఒక భారీ బహిరంగ సభకు ఆయన హాజరవుతారు. అక్కడి నుంచే వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుడతారని సమాచారం. లోక్‌సభ ఎన్నికల అనంతరం ప్రధాని మోదీ తెలంగాణకు రావడం ఇదే తొలిసారి కావడంతో, ఈ పర్యటనపై రాజకీయంగానూ ప్రాధాన్యత సంతరించుకుంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 8 స్థానాల్లో విజయం సాధించి సత్తా చాటిందిఈ పర్యటనలో భాగంగా వరంగల్‌లోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బీబీనగర్ ఎయిమ్స్ లో కొత్తగా నిర్మించిన పలు బ్లాకులు, అలాగే పూర్తయిన జాతీయ రహదారులను ప్రధాని ప్రారంభించనున్నారు. వీటితో పాటు, హైదరాబాద్ నుండి యాదాద్రి వరకు ప్రతిపాదించిన ఎంఎంటీఎస్ రెండో దశ రైల్వే ప్రాజెక్టుకు, ప్రాంతీయ వలయ రహదారి ఉత్తర భాగానికి ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తాయని భావిస్తున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై పార్టీ పరంగా సమాచారం రావడంతో ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్‌లో శనివారం జరిగిన పార్టీ నేతల సమావేశంలో ఈ విషయంపై ప్రాథమికంగా చర్చించారు. ప్రధాని మోదీ అధికారిక పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, కార్యక్రమాల టైమింగ్స్‌పై కేంద్ర ప్రభుత్వం నుండి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు కొత్తగా ఏర్పాటైన సైబరాబాద్ కార్పొరేషన్, మల్కాజిగిరి కార్పొరేషన్లకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ కీలక సమయంలో ప్రధాని మోదీ రాష్ట్రానికి రానుండటంతో తెలంగాణ బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది.

# డ్యామేజ్ కంట్రోల్ కోసం వైసీపీ రూట్ మార్చిందా?

విశాఖపట్టణం, మార్చి 24 ఏపీ పాలిటిక్స్‌లో గాజువాకకు స్పెషల్ పొలిటికల్ బ్యాగ్రౌండ్ ఉంది. మిగిలిన నియోజకవర్గాల్లాగా..ఇక్కడ క్యాస్ట్ పాలిటిక్స్ చేయడం అంత ఈజీ కాదన్న అభిప్రాయం ఉంది. అయితే గత ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగానే కాదు..గాజువాకలోనూ వైసీపీ వేసిన వ్యూహాలు ఏ మాత్రం వర్కౌట్ కాలేదు. ఘోర పరాజయం తప్పలేదు. దీంతో ఇప్పుడు లోకల్ బాడీ ఎన్నికలకు ముందు వైసీపీ పెద్దలు కాస్త అలర్ట్ అయినట్లు కనిపిస్తోంది. గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని వైసీపీ స్టేట్ పొలిటికల్ అఫైర్స్ కమిటీలో సభ్యుడిగా నియమించింది. వైసీపీకి పీఏసీ అనేది చాలా ప్రెస్టీజియస్. సీనియర్ లీడర్లు, మాజీ మంత్రులు, కీలక నేతలకు మాత్రమే చోటు దక్కుతుంది.కానీ గాజువాకలో కేవలం ఒకే ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన తిప్పల నాగిరెడ్డిని పీఏసీలోకి తీసుకోవడం వెనుక వైసీపీ స్ట్రాటజీ ఏంటన్నది విశాఖ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. నాగిరెడ్డి కేవలం ఒకే ఒక్కసారి గెలిచినా సరే సంచలన విజయాన్ని రికార్డు క్రియేట్ చేశారు. 2019లో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను 16వేల ఓట్లతో ఓడించి తన పేరు రీసౌండ్ చేసేలా గుర్తింపు పొందారు. అయితే మాత్రం ఏం లాభం..గత ఎన్నికల్లో వైసీపీ అనూహ్యంగా ఆయన్ను పక్కన పెట్టింది. వృద్ధాప్యం..అనారోగ్యం..కారణంగా తన కుమారుల్లో ఎవరో ఒకరికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలంటూ నాగిరెడ్డి హైకమాండ్‌కు ఛాయిస్ ఇచ్చి సైలెంట్ అయిపోయారు.పవన్‌ను ఓడించిన నేతగా నాగిరెడ్డికి క్రెడిట్ ఉన్నా తన కుమారులకు టికెట్ ఇవ్వాలంటూ ఆయన చేసిన రిక్వెస్ట్‌ను వైసీపీ అధిష్టానం లైట్ తీసుకుంది. క్యాస్ట్ ఈక్వేషన్స్‌తో యాదవ సామాజికవర్గానికి చెందిన నేతను బరిలో నిలిపితే విజయం వరిస్తుందని అంచనా వేసి ఉరుకూటి చందు అనే నేతకు నియోజకవర్గ బాధ్యతలు కూడా అప్పగించారు. వైసీపీ తీసుకున్న ఈ నిర్ణయం గాజువాకలో గందరగోళం సృష్టించినా సరే పార్టీ పెద్దలు వెనక్కి తగ్గలేదు. యాదవ సామాజికవర్గానికి చెందిన ఉరుకూటి చందుకే టికెట్ అనే సంకేతాలను బలంగా పంపారు. అంతా బాగానే ఉందనుకున్న సమయంలో..కాపు సామాజికవర్గానికి చెందిన గుడివాడ అమర్‌నాథ్‌ను లాస్ట్ మినిట్‌లో గాజువాక బరిలోకి దించారు. కూటమి తరుపున యాదవ సామాజికవర్గ నేత పల్లా శ్రీనివాసరావు బరిలోకి దిగడంతో..కాపు ఈక్వేషన్స్..స్టీల్ ప్లాంట్ పరిరక్షణ అంటూ వైసీపీ వేసిన స్కెచ్‌లన్నీ గాల్లో కొట్టుకుపోయాయి. రాష్ట్రంలోని 175 ఎమ్మెల్యేల్లో..గాజువాకలోనే టీడీపీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు అత్యధిక మెజార్టీ వచ్చింది.ఘోర ఓటమి తర్వాత ఇప్పుడు వైసీపీ పెద్దలకు అసలు సీన్ అర్థమైందన్న టాక్ వినిపిస్తోంది. త్వరలో స్థానిక, విశాఖ కార్పొరేషన్ ఎన్నికలు రానుండటంతో పట్టు నిలుపుకోవాలన్న ఉద్దేశంతో కీలక నిర్ణయాలు తీసుకుంటుందట. ఇందులో భాగంగా తిప్పల నాగిరెడ్డిని మళ్లీ తెరపైకి తెచ్చారని అంటున్నారు. అప్పటికే అనారోగ్యంతో ఉన్నానని, వయోభారంతో రాజకీయాల్లో కొనసాగలేనని రెండేళ్ల క్రితమే చేతులెత్తేసిన తిప్పల నాగిరెడ్డిని మళ్లీ పొలిటికల్ స్క్రీన్ తెస్తూ..పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ మెంబర్‌గా నియమించింది. ఈ నిర్ణయం వెనుక వైసీపీ పెద్ద కసరత్తే చేసిందన్న టాక్ వినిపిస్తోంది.ప్రస్తుతం వైసీపీకి గాజువాకలో దిక్కూమొక్కూ లేదు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన గుడివాడ అమర్‌నాథ్ చోడవరం నియోజకవర్గానికి వెళ్లిపోయారు. దీంతో వైసీపీకి నియోజకవర్గాన్ని నడిపే నాయకుడు కరువయ్యాడు. గ్రేటర్ విశాఖ సిటీలోనే ఇలాంటి దుస్థితి ఉంటే కష్టమని భావించి నాగిరెడ్డికి హితబోధ చేసి మరీ ఈ బాధ్యతలు అప్పగించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో టికెట్ సంగతి తర్వాత ముందు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలని నాగిరెడ్డికి టాస్క్ ఇచ్చారట. చెరోదారిలో వెళ్లిపోయిన తన కుమారులను కూడా దారికి తెచ్చుకుని పార్టీకో దారి చూపిస్తారనే ఆశలతోనే వైసీపీ నాగిరెడ్డికి పీఏసీ చాన్స్ ఇచ్చారని అంటున్నారు. కూటమి నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొని నాగిరెడ్డి గాజువాకలో వైసీపీకి పూర్వవైభవం తీసుకొస్తారో లేదో చూడాలి.

# బెంగాల్ కు చంద్రబాబు తమిళనాడుకు పవన్



న్యూఢిల్లీ, మార్చి 23, దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అందుకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసింది ఎన్నికల కమిషన్. పశ్చిమబెంగాల్, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నేరుగా తలపడుతోంది అస్సాం, పశ్చిమ బెంగాల్లో.. అయితే తమిళనాడులో సైతం ఎన్డీఏ పరంగా గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది. ఈ తరుణంలో తన మిత్రులను ఉపయోగించుకోవాలని చూస్తోంది. ప్రధానంగా ఏపీ నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లను ప్రచారానికి పిలిచినట్లు తెలుస్తోంది. ముగ్గురికి మూడు రాష్ట్రాలు ప్రచార బాధ్యతలను అప్పగించినట్లు సమాచారం. బిజెపి పెద్దలు కోరడంతో ఈ ముగ్గురు నేతలు సమ్మతించినట్లు తెలుస్తోంది.ఏపీ సీఎం చంద్రబాబును పశ్చిమ బెంగాల్లో ఎన్నికల ప్రచారానికి కేంద్ర పెద్దలు ఆహ్వానించినట్లు ప్రచారం సాగుతోంది. ప్రధాని నరేంద్ర మోడీతో కలిసి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో పాల్గొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఏపీ సీఎం చంద్రబాబుతో గతంలో మంచి సంబంధాలు ఉండేవి. ఎన్డీఏ ను విభేదించినప్పుడు చంద్రబాబు మమతా బెనర్జీతో కలిసి రాజకీయ వేదికలు పంచుకున్నారు. అందుకే ఇప్పుడు చంద్రబాబును రంగంలోకి దించితే మమతా బెనర్జీని ఇరకాటంలో పెట్టవచ్చని కేంద్ర పెద్దల ఆలోచన. పైగా పశ్చిమ బెంగాల్లో తెలుగు ప్రజలు కూడా ఉన్నారు. వారిలో మెజారిటీ వర్గం చంద్రబాబు నాయకత్వాన్ని సమర్థిస్తూ ఉంటుంది. అందుకే చంద్రబాబుతో ప్రచారం చేయిస్తే వర్కౌట్ అవుతుందని కేంద్ర పెద్దల ఆలోచన. కేంద్ర పెద్దలు ఆహ్వానించేసరికి చంద్రబాబు ఓకే చెప్పినట్లు తెలుస్తోంది.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తమిళనాడులో ఎన్నికల ప్రచారానికి రావాలని కేంద్ర పెద్దలు ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఆది నుంచి తమిళనాడు విషయంలో పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా ఉంటారు. సనాతన ధర్మం నినాదం చేసేటప్పుడు ఎక్కువగా తమిళనాడు నుంచి అభ్యంతరాలు వచ్చాయి. వారికి అంతే ధీటుగా సమాధానాలు చెప్పారు పవన్ కళ్యాణ్. తమిళనాడులో ద్రవిడ సిద్ధాంతం బలంగా ఉంటుంది. సనాతన ధర్మంతో పవన్ కళ్యాణ్ ప్రజల్లోకి బలంగా వెళ్తున్న తరుణంలో.. తమిళనాడు లో ఆయన అయితే తట్టుకోగలరు అన్న నిర్ణయానికి కేంద్ర పెద్దలు వచ్చినట్లు తెలుస్తోంది. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో పవన్ కళ్యాణ్ ముమ్మరంగా పాల్గొనే అవకాశాలు ఉన్నాయి.ఇంకోవైపు మంత్రి నారా లోకేష్ కు అస్సాం ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని కేంద్ర పెద్దలు ఆహ్వానించినట్లు తెలుస్తోంది. అక్కడ బిజెపి అధికారంలో ఉంది. మరోసారి నిలబెట్టుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతోంది. అక్కడ యువ ఓటర్లు అధికం. వారిని ఆకట్టుకోవాలంటే లోకేష్ లాంటి యువనేత అవసరం. మొన్నటి ఎన్నికల్లో బీహార్లో నారా లోకేష్ ప్రచారం చేశారు. ఆ ప్రచారం ఫలించింది. లోకేష్ పాల్గొన్న ప్రాంతాల్లో ఎన్డీఏ ఘనవిజయం సాధించింది. అందుకే ఇప్పుడు అస్సాంలో ఎన్నికల ప్రచారం చేయాలని బిజెపి ఆహ్వానించేసరికి లోకేష్ సమ్మతించినట్లు సమాచారం. మొత్తానికైతే ముగ్గురు నేతలు ఎన్నికల ప్రచారంలో బిజీ కానున్నారు అన్నమాట.

# అందుబాటులోకి రానున్న నేషనల్ హైవే 565

ఒంగోలు, మార్చి 24 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కీలకమైన నేషనల్ హైవే 565 పనులు పూర్తి చేశారు. ఈ హైవేపై వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే ఈ హైవే పనుల్లో భాగంగా.. యర్రగొండపాలెం దగ్గర 20 కిలో మీటర్ల రోడ్డును విస్తరించారు. దీంతో హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు ఊరట దక్కింది. ఈ 20 కిలో మీటర్లు అటవీ ప్రాంతం మీదుగా వెళుతోంది.. బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లతో ప్రయాణం సాఫీగా సాగుతోంది.తెలుగు రాష్ట్రాల మధ్య నేషనల్ హైవే 565 అందుబాటులోకి వచ్చింది. తెలంగాణలోని నకిరేకల్ వద్ద మొదలయ్యే ఈ హైవే.. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి సమీపంలో ఉన్న ఏర్పేడు దగ్గర ముగుస్తుంది. ఈ కొత్త హైవే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి 65ని.. మదనపల్లె నుంచి నాయుడుపేట వెళ్లే నేషనల్ హైవే 71తో కలుపుతుంది. తెలంగాణలోని నల్గొండ, ఖమ్మం, వరంగల్ తదితర ప్రాంతాల నుంచి తిరుపతి వెళ్లడానికి ఈ కొత్త హైవే ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడనుంది.ఈ హైవే నల్గొండ, మాచర్ల, యర్రగొండపాలెం, మార్కాపురం, పొదిలి, కనిగిరి, పామూరు, దుత్తలూరు, రాపూరు, వెంకటగిరి, ఏర్పేడు మీదుగా వెళుతోంది. కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం నుంచి హైదరాబాద్ రాత్రిళ్లు అటవీ ప్రాంతం మీదుగా వెళ్లడం గతంలో చాలా ఇబ్బందిగా ఉండేది. ముఖ్యంగా పుల్లల చెరువు దగ్గర నుంచి వెల్దుర్తి మండలం వరకు రోడ్డు పరిస్థితి దారుణంగా ఉండేది. ట్రాఫిక్ సమస్యలు ఎదురయ్యేవి. అయితే జాతీయ రహదారి 565 నిర్మాణంతో ఆ కష్టాలు తొలగిపోయాయి. ఈ రోడ్డు అభివృద్ధి చేయడంతో యర్రగొండపాలెం నుంచి హైదరాబాద్‌కు ప్రయాణం సులభతరమైంది.ఈ రూట్‌లో.. ఎన్‌హెచ్-565లో భాగంగా ఉన్న ఈ 20 కిలోమీటర్ల రోడ్డు విస్తరణకు గతంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. ముఖ్యంగా అటవీ అనుమతులు ఆలస్యం కావడంతోపాటు మరికొన్ని అడ్డంకులు వచ్చాయి. అయితే 2024లో ఈ పనులకు లైన్ క్లియర్ కావడంతో.. గతేడాది పనులు ప్రారంభించి వేగవంతం చేశారు. ఈ రోడ్డును నిర్దేశిత సమయం కంటే ముందే పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. అటవీ ప్రాంతం మీదుగా కొండలు, లోయల మధ్య వెళ్లే ప్రయాణికులకు ఈ మార్గం సరికొత్త అనుభూతిని పంచుతోంది. రోడ్డు బాగోలేకపోవడంతో పుల్లలచెరువు నుంచి వెల్దుర్తి మండలం వరకు ప్రయాణానికి 50 నిమిషాలు పట్టేది. కానీ ఇప్పుడు 20 నిమిషాల్లోనే వెళ్లొచ్చు. 20 కిలోమీటర్ల పొడవైన ఈ రోడ్డు నిర్మాణానికి రూ.393 కోట్లు ఖర్చు చేశారు. అటవీ ప్రాంతం, ఘాట్ రోడ్డు కావంతో చిన్న, పెద్దవి కలిపి మొత్తం 16 వంతెనలు, 8 అండర్‌పాస్‌లను ఏర్పాటు చేశారు.మార్కాపురం జిల్లాతో కడప జిల్లాలోని పోరుమామిళ్ల ప్రాంతం నుంచి ఈ రోడ్డు మీదుగానే హైదరాబాద్ వెళ్లొచ్చు. ఈ హైవే మొత్తం పొడవు దాదాపు 420 కిలోమీటర్లు కాగా.. మెజార్టీ భాగం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంది. తెలంగాణలోని నకిరేకల్, నల్గొండ, కనగల్, దేవరకొండ ప్రాంతాలను దాటిన తర్వాత మాచర్ల వద్ద ఈ హైవే ఏపీలోకి ఎంటర్ అవుతుంది. ఏర్పేడు వద్ద ఎడమ వైపు ప్రయాణిస్తే శ్రీకాళహస్తి, కుడి వైపు తిరిగే తిరుపతి వెళ్లొచ్చు.

# అందుబాటులోకి జెన్ జీ కీ బోర్డు

హైదరాబాద్, మార్చి 24, స్తుత కాలంగా డిజిటల్ యుగంగా మారిపోయింది. ఇంటర్నెట్ జీవితాన్ని, పనిని అత్యంత సులభతరం చేసింది. ఇంటి నుండే దూరపు బంధువులతో సంప్రదించడం, మాట్లాడటం సులభమైంది. సాంకేతికత కారణంగా, గంటల సమయం పట్టే పనులు ఇప్పుడు నిమిషాల్లో పూర్తవుతున్నాయి. మొత్తమ్మీద, ప్రస్తుత కాలం డిజిటల్ కమ్యూనికేషన్ యుగం, కానీ సైబర్ మోసాలు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్టులు వంటి సంఘటనలు ఈ డిజిటల్ కమ్యూనికేషన్‌కు అతిపెద్ద సవాలుగా మారాయి. దీనికి ప్రధాన కారణం అసురక్షిత డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు అంటే అప్లికేషన్‌లను ఉపయోగించడం. విదేశాల నుండి పనిచేసే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు సురక్షితం కాకపోవడమే పెద్ద సమస్య. అంటే, విదేశీ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించడం ద్వారా భారతదేశంలోని సామాన్య ప్రజలు సురక్షితంగా లేరని తాజా నివేదికలు చెబుతున్నాయి. అందువల్ల, ఇది జాతీయ భద్రతకు కూడా ముప్పుగా పరిగణించిందిఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, అనువాదిని ఏఐ సురక్షితమైన, నమ్మకమైన, పూర్తిగా స్వదేశీ డిజిటల్ ప్లాట్‌ఫామ్ అందుబాటులోకి వచ్చింది. హైఫ్డ్ సంవాదిని, దేశీ ఏఐ జెన్‌జెడ్ కీబోర్డ్ యాప్‌ను అభివృద్ధి చేసింది. వీటిని లాంఛనంగా ప్రారంభించారు., దేశీ ఏఐ జెన్‌జెడ్ కీబోర్డ్ యాప్ప్రస్తుతం 80 కోట్లకు పైగా భారత పౌరులు విదేశీయులు నిర్వహిస్తున్న డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్‌లపై ఆధారపడి ఉన్నారు. డేటా భద్రత, గోప్యత, భాషా సమ్మిళితత్వం వంటి సమస్యలు కీలకమయ్యాయి. సురక్షితమైన, స్వదేశీ, గోప్యతపై దృష్టి సారించిన ప్రత్యామ్నాయాల అవసరం గతంలో కంటే ఇప్పుడు మరింత ముఖ్యమైనదిగా మారిపోయాయి.అధిక ప్రచారం పొందుతున్న సంవాదిని గురించి, అనువాదిని ఏఐ సీఈఓ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఇది భారతదేశపు మొట్టమొదటి సిమ్-ఆధారిత, బహుభాషా, స్పామ్-రహిత గ్లోబల్ మెసెంజర్ అని అన్నారు. ఈ ప్లాట్‌ఫామ్, డైనమిక్ చాట్ ఐడీల ద్వారా వినియోగదారులు తమ మొబైల్ నంబర్లను పంచుకోకుండానే వ్యక్తిగత చాట్‌లు, గ్రూప్ చాట్‌లు, ఆడియో కాల్‌లు, వీడియో కాల్‌ల ద్వారా సురక్షితంగా సంభాషించుకోవడానికి వీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్, డివైస్-బైండింగ్, అధునాతన యాంటీ-స్పామ్ యంత్రాంగాలు దీనిని సైబర్ నేరాలు, మోసాలు, నకిలీ ఖాతాల నుండి సురక్షితంగా ఉంచుతాయని చంద్రశేఖర్ వెల్లడించారు.అనువాదిని ఏఐ అత్యంత ముఖ్యమైన ఫీచర్ గురించి మాట్లాడుతూ, 22 భారతీయ, 37 విదేశీ భాషలలో రియల్-టైమ్ టెక్స్ట్, వాయిస్ అనువాదాన్ని అందిస్తూ, దేశ భాషా వైవిధ్యాన్ని ఒక శక్తివంతమైన డిజిటల్ వారధిగా మారుస్తుందని సీఈఓ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ వివరించారు. ఇది 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుందన్నారు. భద్రత కోసం హైఫ్డ్ సంవాదినిలో వన్-ట్యాప్ ఎస్ఓఎస్ అత్యవసర ఫీచర్ కూడా ఉందని, ఇది లైవ్ లొకేషన్‌తో తక్షణ సహాయాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. ఇది ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు, ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.హైఫ్డ్ సంవాదిని ప్రాంతీయ భాషలలో స్థానిక ఉపాధి, ఇంటర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్, గిగ్ అవకాశాలను అందిస్తూ, యువతకు వారి సొంత వాతావరణంలోనే అవకాశాలను కల్పిస్తుందని చంద్రశేఖర్ వివరించారు. భాషా అభ్యాస మాడ్యూళ్లు, సామాజిక భాగస్వామ్యం, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ గేమ్‌ల వంటి ఫీచర్లు దీనిని కేవలం సమాచార మార్పిడికి మాధ్యమంగానే కాకుండా, భాగస్వామ్యం, అభివృద్ధికి కూడా ఉపయోగపడే ఒక సమగ్ర డిజిటల్ పర్యావరణ వ్యవస్థగా మారుస్తాయని తెలిపారు.దేశీ ఏఐ జెన్‌జెడ్ కీబోర్డ్ గురించి అనువాదిని ఏఐ సీఈఓ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ మాట్లాడుతూ, "ఇది ఒక అధునాతన ఏఐ-ఆధారిత టైపింగ్, ఎక్స్‌ప్రెషన్ ప్లాట్‌ఫామ్. ఇది 22 భారతీయ, 70కి పైగా విదేశీ భాషలలో టైపింగ్, వాయిస్-టు-టెక్స్ట్, తక్షణ అనువాదాన్ని అందిస్తుంది. ఈ కీబోర్డ్ వినియోగదారులకు వారి మాతృభాషలో నిరాటంకమైన, వేగవంతమైన, సమర్థవంతమైన కమ్యూనికేషన్ అనుభవాన్ని అందిస్తుంది." అని తెలిపారు.

దేశీ ఏఐ జెన్‌జెడ్ కీబోర్డ్, జెన్‌జెడ్-శైలి స్లాంగ్ షార్ట్‌కట్‌ల వంటి అధునాతన ఫీచర్లను అందిస్తుంది.

అధునాతన టైపింగ్ నియంత్రణలు, బహుళ లేఅవుట్‌లకు మద్దతు ఇస్తుంది. యాక్సెంట్‌లు, చిహ్నాలు, కరెన్సీలు దీనిని అత్యంత ఉపయోగకరంగా చేస్తాయి. అంతర్నిర్మిత క్లిప్‌బోర్డ్ మేనేజర్, ఉఎఈలు, స్టిక్కర్లు, కస్టమ్ ఎఐ స్టిక్కర్ల వంటి ఫీచర్లు వినియోగదారు అనుభవాన్ని మరింత ఆకర్షణీయంగా, భావవ్యక్తీకరణకు సహాయపడుతుంది. దీని ఫ్లోటింగ్, పరిమాణాన్ని మార్చుకోగల, పూర్తిగా అనుకూలీకరించదగిన ఇంటర్‌ఫేస్ దీనిని వేగవంతంగా, సరళంగా, యూజర్-ఫ్రెండ్లీగా చేస్తుంది.

# గన్ పార్క్ దగ్గర బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన




హైదరాబాద్ గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో నిరసన తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ యుద్ధం ప్రారంభమయ్యాక ఎల్పీజీ కొరతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్రప్రభుత్వం కొరత లేదని ప్రజలకు నమ్మబలుకుతోంది. క్షేత్ర స్థాయిలో మాత్రం గ్యాస్ కొరత తీవ్రంగా ఉంది. కేంద్రం అధీనంలో పెట్రోలియం శాఖ ఉందని, తామేమీ చేయలేమని రాష్ట్ర ప్రభుత్వం అంటోంది. ఫ్యూచర్లో గ్యాస్ సిలిండర్ సైజ్ తగ్గిస్తారన్న అనుమానాలున్నాయి. 14 కిలోల గ్యాస్ సిలిండర్ ను 10 కిలోలకు తగ్గిస్తారంట అని అన్నారు.

సామాన్య ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బందులు పెడుతున్నాయి. ఆంబోతు కొట్లాటలో లేగలు బలైనట్లు సామాన్యుల పరిస్థితి. యుద్ధం కారణంగా గ్యాస్ కొరత చర్చనీయాంశంగా మారింది. కొరత లేదని కేంద్రం, సప్లయి లేదని రాష్ట్రం ప్రజలను మభ్యపెడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టాలి. గ్యాస్ కొరత పై ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రకటన చేయాలని అన్నారు.

# జీఓ95తో రియల్టీకి మేలు స్వాగతించిన నారెడ్కో ప్రతినిధులు

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కోసం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నంబరు 95ను నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) తెలంగాణ స్వాగతించింది. భవన నిర్మాణ నిబంధనల్లో చేసిన మార్పులతో మధ్యతరగతి ప్రజల సొంతింటి కల ఈజీగా నెరవేరుతుందని నారెడ్కో ప్రతినిధులు తెలిపారు. టీడీఆర్ వినియోగంలో తీసుకొచ్చిన మార్పులు నగరాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని, రోడ్ల విస్తరణలో భూములు కోల్పోయిన వారికి ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్ (టీడీఆర్) ద్వారా తగిన పరిహారం లభిస్తుందని పేర్కొన్నారు. 750 నుంచి 2,000 చదరపు మీటర్ల స్థలాల్లో 18 నుంచి 21 మీటర్ల ఎత్తు వరకు భవనాలు నిర్మించుకోవడానికి ప్రభుత్వం అనుమతించింది. దీనివల్ల మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరల్లో ఇళ్లు లభించే అవకాశం ఉంది. హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చడంలో ఈ ఉత్తర్వులు కీలక పాత్ర పోషిస్తాయని నారెడ్కో తెలంగాణ అధ్యక్షుడు విజయ సాయి తెలిపారు.

# రాహుల్ గాంధీ వర్సెస్ నరేంద్రమోడీ



న్యూఢిల్లీ, మార్చి 24, ఆ రాహుల్ గాంధీ సమయం దొరికితే చాలు నరేంద్ర మోడీ మీద మండిపడుతుంటాడు. రాజకీయానికి.. జాతీయభావానికి తేడా ఏమిటో రాహుల్ గాంధీకి ఇంకా తెలియదు. రాహుల్ గాంధీకి చెప్పేవారు లేరా.. చెబితే వినిపించుకోడా.. ఏంటో కాంగ్రెస్ పార్టీకి దురవస్థ. రాహుల్ గాంధీ లో లోపాలే నరేంద్ర మోడీకి వరాలుగా మారుతున్నట్టున్నాయి. అందువల్లే ఏక ఛత్రాధిపత్యంగా నరేంద్ర మోడీ దేశాన్ని పాలిస్తున్నారు .మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో.. భారత్ పై ఏదో ఒక రూపంలో ఆ ప్రభావం పడుతుందని అందరూ అనుకున్నారు. అనుకున్నట్టుగానే చమురు.. గ్యాస్ విషయంలో భారత్ మీద ఆ ఎఫెక్ట్ పడింది. ప్రపంచంలోనే అతిపెద్ద కన్స్యూమర్ మార్కెట్ గా భారత్ ఉంది. చమురు, గ్యాస్ వంటివి సరఫరా కాకపోతే దేశంలో పరిస్థితి దారుణంగా మారుతుంది. అందువల్లే నరేంద్ర మోడీ ఇక్కడ తన చాకచక్యాన్ని ప్రదర్శించారు. ఎంతో చతురతతో ప్రపంచ దేశాలను ఒప్పించారు. ఇరాన్ గ్యాస్ సరఫరా చేయడానికి ఒప్పుకుంది. అమెరికా కూడా ఎటువంటి ఆంక్షలు లేకుండా భారత్ కు ద్వారాలు తెరిచింది. ఒక నాయకుడు బలంగా ఉంటే.. ఏ దేశమైనా సరే సలాం చేస్తుంది. అందుకు మోడీ నాయకత్వం బలమైన ఉదాహరణ.భారత్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సైన్యాలలో ఒకటిగా ఉంది. భారత్ వద్ద ఉన్న సైనిక బలాన్ని పరిగణలోకి తీసుకుంటే ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద సైన్యం ఉన్న దేశంగా భారత్ ఉంది. ఆసియాలో చైనా, రష్యా తర్వాత సైనిక సామర్థ్యంపరంగా భారత్ మూడో స్థానంలో ఉంది. భారత్ ఎప్పుడూ కూడా ఇతర దేశాల మీద దాడి చేయలేదు. ప్రతి సందర్భంలోనూ స్నేహపూర్వకమైన వాతావరణాన్ని మాత్రమే కోరుకున్నది. అంతటి పాకిస్తాన్ ఉగ్రవాదులతో జతకట్టి.. ఘోరాలకు పాల్పడితే.. భారత్ ప్రతి సందర్భంలోనూ గట్టి బదులిచ్చింది. పాకిస్తాన్ మినహా.. ఏ దేశం మీద కూడా భారత్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దాడి చేయలేదు.ఇక ఇజ్రాయిల్ దేశంతో భారతదేశానికి బలమైన సంబంధాలు ఉన్నాయి. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఈ సంబంధాలు మరింతగా బలపడ్డాయి. ఇజ్రాయిల్ ప్రధానమంత్రి భారత నాయకత్వం మీద తన ఆత్మీయతను.. అనుబంధాన్ని బహిరంగంగానే వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీని తనకు ఇష్టమైన స్నేహితుడిగా అభివర్ణించారు. కేవలం ఇజ్రాయిల్ తో మాత్రమే కాకుండా భారత్ ఇరాన్ తో కూడా బలమైన సంబంధాలను కొనసాగిస్తుంది. ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ.. భారత్ ఉభయ కుశలోపరి విధానాన్ని కొనసాగించింది. అందువల్లే ఇరాన్ ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండానే మనకు గ్యాస్.. క్రూడ్ ఆయిల్ సరఫరా చేస్తోంది.వాస్తవానికి మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తలు కొనసాగుతున్నప్పటికీ.. రాహుల్ గాంధీ నాయకులు సరెండర్ మోడీ అని విమర్శలు చేసినప్పటికీ.. నరేంద్ర మోడీ తన స్థిరత్వాన్ని కోల్పోలేదు. ఇక్కడ రాజకీయాల కంటే దేశ సామరస్యం.. అభివృద్ధి కోసమే ఆయన కట్టుబడి ఉన్నారు. అందువల్లే ట్రంప్ ఆదేశించినప్పటికీ హర్మూజ్ జల సంధిలో భారత్ నౌకలను మోహరించలేదు. అపరమైన నావికాదళ బలమున్నప్పటికీ ట్రంప్ చెప్పినట్టు నరేంద్ర మోడీ చేయలేదు.. ఒక ప్రాంతీయ సంఘర్షణలో ప్రత్యక్ష పాత్ర పోషించడానికి సుముఖత లేదని నరేంద్ర మోడీ తన విధానాల ద్వారా స్పష్టం చేశారు.కొంతమంది నరేంద్ర మోడీ నాయకత్వాన్ని.. భారత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.. కానీ అలాంటివారు తెలుసుకోవాల్సింది ఏంటంటే.. ప్రపంచంలో అస్థిరత ఉంది. అశాంతి కనిపిస్తోంది. ఇంకా అనేక రకాలైన సమస్యలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. అయితే అంతటి కల్లోల ప్రపంచంలో భారత్ ప్రశాంతంగా ఉంది. సురక్షితంగా ఉంది. శాంతియుతంగా ఉంది. ఇలా ఉంటుందని ఎవరైనా ఊహించగలరా.. మిడిల్ ఈస్ట్ దేశాల ప్రజల ఫోన్లకు అక్కడి ప్రభుత్వాల నుంచి మిస్సైల్స్ దాడులు.. డ్రోన్ దాడుల గురించి హెచ్చరికలు వస్తున్నాయి. కానీ భారత్ లో ప్రజలు మాత్రం సినిమాలు.. యూట్యూబ్.. ఇంస్టాగ్రామ్ రీల్స్ చూస్తూ ఆనందంగా ఉంటున్నారు. దీనిని బట్టి మోడీ నాయకత్వ పటిమ ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

# డిస్కంలకు సింగరేణి షాక్

ఖమ్మం, మంచిర్యాల, మార్చి 24, సింగరేణి సంస్థ మంచిర్యాల జిల్లా పెగడపల్లిలో నిర్మిస్తున్న 800 మెగావాట్ల కొత్త థర్మల్ ప్లాంట్ విద్యుత్తును తెలంగాణకు కాకుండా రాజస్థాన్‌కు విక్రయించాలని నిర్ణయించింది. ఇందుకోసం రాజస్థాన్ జెన్‌కోతో జాయింట్ వెంచర్ ఏర్పాటు చేస్తోంది. తెలంగాణ డిస్కంలు చెల్లించాల్సిన రూ. 27,379 కోట్ల భారీ బకాయిలే ఈ నిర్ణయానికి కారణమని తెలుస్తోంది. ఈ పరిణామం భవిష్యత్తులో తెలంగాణకు కరెంట్ కష్టాలతో పాటు వేల కోట్ల అదనపు ఆర్థిక భారాన్ని మోపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ షాక్ ఇచ్చింది. రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పెగడపల్లిలో కొత్తగా నిర్మించ తలపెట్టిన 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ విద్యుత్తును ఇప్పుడు రాజస్థాన్‌కు విక్రయించాలని సింగరేణి నిర్ణయించింది. దశాబ్దాలుగా తెలంగాణ గనుల నుంచి బొగ్గు తీస్తూ రాష్ట్ర పారిశ్రామిక, వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలిచిన సింగరేణి.. ఇప్పుడు తన సొంత రాష్ట్ర డిస్కంలకు కాకుండా పొరుగు రాష్ట్రమైన రాజస్థాన్ విద్యుదుత్పత్తి సంస్థతో జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటుకు సిద్ధమవ్వడం చర్చనీయాంశంగా మారింది.ప్రధానంగా ఆర్థిక కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలు కొండలా పేరుకుపోయాయి. ప్రస్తుతం ఉన్న 1200 మెగావాట్ల ప్లాంటు నుంచి సరఫరా అవుతున్న విద్యుత్తుకు సంబంధించి డిస్కంలు దాదాపు రూ. 27,379 కోట్ల మేర బకాయిలు పడ్డాయి. ఈ భారీ ఆర్థిక లోటు వల్ల సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉండటంతో కొత్త ప్లాంటు విద్యుత్తును నగదు చెల్లింపులు సక్రమంగా చేసే ఇతర రాష్ట్రాలకు, ఓపెన్ మార్కెట్‌కు మళ్లించాలని సింగరేణి భావించినట్లు తెలిసింది. రాజస్థాన్‌కు థర్మల్ విద్యుత్ ఇచ్చి.. దానికి బదులుగా అక్కడ 1500 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసి, ఆ కరెంటును వినియోగించుకోవాలనే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉంది.అయితే, ఈ నిర్ణయం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. రాష్ట్రానికి అదనపు థర్మల్ విద్యుత్ అవసరమని ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం రామగుండంలో కొత్తగా 800 మెగావాట్ల థర్మల్ ప్లాంటు నిర్మాణానికి జెన్‌కోకు అనుమతి ఇచ్చింది. పెగడపల్లిలో ఇప్పటికే ఉన్న 1200 మెగావాట్ల ప్లాంటు పక్కనే కొత్త యూనిట్ నిర్మిస్తే భూసేకరణ భారం ఉండదు కాబట్టి మెగావాట్‌కు రూ. 12 కోట్ల ఖర్చుతోనే నిర్మాణం పూర్తవుతుంది. కానీ ఈ కరెంటును రాజస్థాన్‌కు అమ్మేసి భవిష్యత్తులో తెలంగాణ కోసం మరో చోట ప్లాంటు నిర్మించాలంటే మళ్లీ వేల ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంటుంది. దీనివల్ల రాష్ట్ర ఖజానాపై అదనంగా భారం పడటమే కాకుండా, ప్రాజెక్టు పూర్తి కావడానికి ఏళ్ల సమయం పడుతుంది.మరోవైపు, పర్యావరణ నిబంధనలు కఠినతరం అవుతున్న తరుణంలో బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలకు అనుమతులు రావడం కష్టతరమవుతోంది. చేతిలో ఉన్న అవకాశాన్ని వేరే రాష్ట్రానికి ధారాదత్తం చేస్తే.. భవిష్యత్తులో తెలంగాణ పారిశ్రామిక వృద్ధికి అవసరమైన చౌక విద్యుత్ లభ్యత తగ్గే ప్రమాదం ఉందని నిపుణులు అంటున్నారు. సింగరేణి టెండర్ ప్రక్రియను వేగవంతం చేస్తూ కన్సల్టెన్సీ సంస్థల కోసం ప్రకటన జారీ చేయడంతో ఈ వ్యవహారం ఇప్పుడు రాజకీయంగా కూడా దుమారం రేపుతోంది. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సమన్వయంతో బకాయిల సమస్యను పరిష్కరించుకుని ఈ 800 మెగావాట్ల విద్యుత్తును రాష్ట్ర అవసరాలకే వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఏప్రిల్ 5న ముహూర్తం

కరీంనగర్, మార్చి 24, కాంగ్రెస్ పార్టీకి జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి రాజీనామా చేశారు. కొంతకాలంగా పార్టీ నాయకత్వంపై ఆయన ఆగ్రహం గా ఉన్నారు. తన విషయంలో పార్టీ వ్యవహరిస్తున్న తీరు పట్ల నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. సంజయ్ చేరిక తర్వాత జీవన్ రెడ్డి లో ఆగ్రహం మరింత పెరిగిపోయింది. తనకు అంతగా ప్రాధాన్యం లభించడం లేదని.. తన అనుచరులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. తన ప్రధాన అనుచరుడిని కొంతమంది వ్యక్తులు హ×త్య చేశారని.. కేసు విషయంలో పోలీసులను కలిసినప్పటికీ న్యాయం జరగలేదని జీవన్ రెడ్డి చెబుతున్నారు.జీవన్ రెడ్డి రాజీనామా చేసిన నేపథ్యంలో ఆయన గులాబీ పార్టీలో చేరడం ఖాయం అయిపోయింది. మొన్న జగిత్యాల నగరంలో నిర్వహించిన రంజాన్ వేడుకలలో ఆయన గులాబీ పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. దీంతో తన తదుపరి రాజకీయ ప్రయాణం గులాబీ పార్టీ నుంచి అని ఆయన సంకేతాలు ఇచ్చారు. ఏప్రిల్ 5న ఆయన గులాబీ పార్టీలో చేరుతారని తెలుస్తోంది. జగిత్యాల నగరంలో భారీ సభ ఏర్పాటు చేసి.. జీవన్ రెడ్డి గులాబీ పార్టీ కండువా కప్పుకోబోతున్నారని సమాచారం. ఇటీవల జీవన్ రెడ్డితో మంత్రులు శ్రీధర్, లక్ష్మణ్, ఎమ్మెల్యే సత్యం మాట్లాడారు. అనేక రకాలుగా బుజ్జగింపులు చేశారు. అయినప్పటికీ జీవన్ రెడ్డి దిగి రాలేదు. తన నిర్ణయం ఫైనల్ అని స్పష్టం చేశారు?.గులాబీ పార్టీలో జీవన్ రెడ్డి మాత్రమే కాకుండా, ఆయన అనుచరులు కూడా భారీగా చేయబోతున్నారని తెలుస్తోంది. అయితే కొంతమంది రాజకీయ విశ్లేషకులు జీవన్ రెడ్డి గులాబీ పార్టీలో చేరే విషయంపై ఒక ఆసక్తికరమైన చర్చను తెరపైకి తీసుకొచ్చారు. డిలిమిటేషన్ తర్వాత నియోజకవర్గాల పెంపు జరుగుతుందని.. అప్పుడు జగిత్యాల నుంచి జీవన్ రెడ్డి కోడలు చరిష్మారెడ్డి పోటీ చేస్తారని చెబుతున్నారు. దాన్ని అంచనా వేసి జీవన్ రెడ్డి గులాబీ పార్టీలో చేరుతున్నారని సమాచారం. మరోవైపు జీవన్ రెడ్డికి గులాబీ పార్టీ మంచి పదవి ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. ఆయనకు పార్టీ జనరల్ సెక్రెటరీ పదవి కేటాయించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది.ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి అనుచరులకు కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇవ్వలేదు. దీంతో ఆయన తన అనుచరులను స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో దింపారు. వారి తరఫున ప్రచారం కూడా చేశారు. పోటాపోటీగా సాగిన ఎన్నికల్లో వారిని గెలిపించుకున్నారు. అయితే జగిత్యాల మున్సిపల్ పీఠాన్ని తన అనుచరులకు ఇవ్వాలని జీవన్ రెడ్డి కోరినప్పటికీ.. అధిష్టానం పట్టించుకోలేదు. దీంతో జీవన్ రెడ్డి నాటి నుంచి పార్టీ నాయకత్వంపై ఆగ్రహంతో ఉన్నారు. అందువల్లే తిరుగుజెండా ఎగరవేశారు. ఇప్పుడు ఏకంగా పార్టీకి రాజీనామా చేసి.. గులాబీ కండువా కప్పుకోబోతున్నారు.

# తెలంగాణ కేబినెట్‌లో ఒకరిద్దరు మంత్రులు ఔట్..

## మంత్రివర్గంలోకి కొత్త నేతలు.. హైకమాండ్ బిగ్ ప్లాన్!

హైదరాబాద్, మార్చి 24, తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ సిద్ధమైంది. ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో ఒకరిద్దరికి కేబినెట్ నుంచి ఉద్వాసన పలకనున్నారు. వారి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. అయితే సామాజిక వర్గ సమీకరణాలను పరిగణలోకి తీసుకుని.. ఎవరిని తొలగిస్తున్నారో వారిని అదే సామాజిక వర్గ నేతతో భర్తీ చేయనున్నారు.తెలంగాణ రాష్ట్ర కేబినెట్‌లో మార్పులు జరగనున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన విషయంలో కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం కేబినెట్‌లో కొనసాగుతున్న మంత్రుల్లో ఒకరు, లేదా ఇద్దరిని తప్పించి.. వారి స్థానంలో కొత్త వారిని తీసుకురావాలని యోచిస్తున్నట్లు సమాచారం. మంత్రి పదవుల నుంచి తప్పించిన వారికి ప్రమోషన్లు ఇచ్చి పార్టీలో ఉన్నత పదవులు కట్టబెట్టాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక ఏ సామాజిక వర్గ మంత్రిని తొలగిస్తున్నారో.. కొత్తగా అవకాశం కల్పించే వారిని కూడా అదే సామాజిక వర్గం నుంచి తీసుకురావాలని తెలుస్తోంది.ఇక మంత్రివర్గం నుంచి తీసేసిన వారిని వారి సీనియారిటీని ఆధారంగా చేసుకుని.. సీడబ్ల్యూసీ, ఏఐసీసీ పదవులు ఇవ్వనున్నట్లు ప్రచారం సాగుతోంది. దీనికి సంబంధించి ఆయా మంత్రులకు ఇప్పటికే పార్టీ హైకమాండ్ సంకేతాలు ఇచ్చినట్లు తెలిసింది. అందుకు ఆ నేతలు కూడా సానుకూలంగానే అంగీకరించినట్లు హస్తం పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసిన తర్వాత మంత్రులను తప్పించడంతోపాటు.. మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న మరో 2 మంత్రి పదవులను కూడా భర్తీ చేసేందుకు ముహూర్తం ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది.అయితే మంత్రి వర్గంలో మార్పులు, చేర్పులు చేసేందుకు ఆయా జిల్లాల ప్రాతినిధ్యం, సామాజిక సమీకరణలను దృష్టిలో పెట్టుకుని చేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావిస్తోంది. కేబినెట్ విస్తరణపై పార్టీలో అంతర్గత వివాదాలు రాకుండా ఉండేందుకు పక్కాగా ప్రణాళికలు చేస్తోంది. తప్పించిన మంత్రుల స్థానాలను అదే వర్గానికి చెందిన ఎమ్మెల్యేలతోనే భర్తీ చేయాలనే నిర్ణయించినట్లు సమాచారంఇక మంత్రి పదవుల నుంచి తప్పించిన వారు.. అవమానంగా భావించకుండా ఉండేందుకు.. వారికి ఉన్నత పదవులు ఇచ్చి హైకమాండ్ భావిస్తున్నట్టు చర్చ జరుగుతోంది. అలాంటి వారికి పార్టీలో కీలకమైన, గౌరవప్రదమైన సీడబ్ల్యూసీ, ఏఐసీసీ పదవులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇక మంత్రివర్గ విస్తరణలో బీసీ, ఎస్టీ వర్గాలకు ప్రాధాన్యం కల్పించాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది.ఇందులో భాగంగానే బీసీల్లో సంఖ్యాబలం ఎక్కువ ఉన్న మున్నూరు కాపులు, ఎస్టీల్లో ఎక్కువ జనాభా ఉన్న లంబాడీలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు కాంగ్రెస్ నేతల్లో తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఈసారి శాసనమండలి నుంచి బీసీ సామాజికవర్గానికి చెందిన ఓ నేతకు కూడా మంత్రి పదవి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. ఆ నేతకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చే సమయంలోనే మంత్రి పదవి ఇస్తామని స్వయంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చినట్లు సమాచారం.కేబినెట్‌లో మార్పుల సందర్భంగానే చీఫ్ విప్, డిప్యూటీ స్పీకర్ పదవులను కూడా భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. ఇందులో భాగంగానే అసెంబ్లీ, మండలి విప్‌ల నియామకాలు ఇటీవలె చేపట్టినా.. చీఫ్ విప్ నియామకాలను మాత్రం వాయిదా వేసినట్లు చర్చ జరుగుతోంది.

మంత్రి పదవి రాని సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు కేబినెట్ హోదా ఉండే చీఫ్ విప్ పదవి ఇవ్వాలని భావిస్తున్నారు.డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్‌కు డిప్యూటీ స్పీకర్ పదవిని ఇస్తున్నట్టు గతేడాది జూన్‌లో ప్రకటించగా.. తనకు ఆ పదవి ఇష్టం లేదని.. మంత్రి పదవి కావాలని ఆయన కాంగ్రెస్ పెద్దలకు తేల్చి చెప్పేశారు. దీంతో ఇంతవరకు కూడా డిప్యూటీ స్పీకర్ నియామకం జరగలేదు. చీఫ్ విప్, డిప్యూటీ స్పీకర్ పదవులకు కేబినెట్ హోదా ఉండటంతో మంత్రివర్గ విస్తరణ సందర్భంగా వీటిని కూడా భర్తీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది.

# ఆదాయంలో రంగారెడ్డే టాప్...

హైదరాబాద్, మార్చి 24, తెలంగాణలో అత్యధిక సంపన్న జిల్లాల జాబితాలో హైదరాబాద్ మరోసారి రెండో స్థానంలో నిలిచింది. తెలంగాణ సోషియో ఎకనామిక్ అవుట్‌లుక్ 2026 నివేదిక ప్రకారం, హైదరాబాద్ జిల్లాకు తలసరి ఆదాయం రూ. 4,76,679గా నమోదై, రాష్ట్ర సగటు రూ. 3,80,031 కంటే ఎక్కువగా ఉంది.తలసరి ఆదాయం అంటే ఒక జిల్లాలో ప్రతి వ్యక్తి సంవత్సరానికి సగటున సంపాదించే ఆదాయం. ఇది ఆ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను అంచనా వేయడానికి కీలక సూచికగా భావిస్తారు. ఇక జీడీపీ అంటే జిల్లాలో ఉత్పత్తి అయ్యే మొత్తం ఆర్థిక విలువ. ఇది ఆర్థిక పరిమాణాన్ని చూపుతుందిగానీ, వ్యక్తిగత ఆదాయాన్ని ప్రతిబింబించదు.

తెలంగాణలో టాప్ 10 ధనిక జిల్లాలు (తలసరి ఆదాయం ఆధారంగా):

తెలంగాణలో తలసరి ఆదాయం ఆధారంగా టాప్ 10 జిల్లాల జాబితా ఇలా ఉంది:

1. రంగారెడ్డి ? రూ. 11,29,735
2. హైదరాబాద్ ? రూ. 4,76,679
3. సంగారెడ్డి ? రూ. 3,94,587
4. మేడ్చల్ మల్కాజిగిరి ? రూ. 3,81,506
5. భద్రాద్రి కొత్తగూడెం ? రూ. 3,69,420
6. మహబూబ్‌నగర్ ? రూ. 3,36,898
7. ములుగు ? రూ. 3,35,509
8. యాదాద్రి భువనగిరి ? రూ. 3,35,264
9. నల్గొండ ? రూ. 3,30,216
10. మెదక్ ? రూ. 3,29,209

ఈ జాబితాలో రంగారెడ్డి జిల్లా మొదటి స్థానంలో నిలవడం గమనార్హం.

ఉఆఆఖలో కూడా హైదరాబాద్ రెండో స్థానం:
జిల్లా ఆర్థిక పరిమాణాన్ని సూచించే ఉఆఆఖ పరంగా కూడా హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. ఉఆఆఖ ఆధారంగా టాప్ 10 జిల్లాలు:

1. రంగారెడ్డి ? రూ. 3,41,080 కోట్లు
2. హైదరాబాద్ ? రూ. 2,25,860 కోట్లు
3. మేడ్చల్ మల్కాజిగిరి ? రూ. 1,16,133 కోట్లు
4. సంగారెడ్డి ? రూ. 74,194 కోట్లు
5. నల్గొండ ? రూ. 64,219 కోట్లు
6. నిజామాబాద్ ? రూ. 49,974 కోట్లు
7. భద్రాద్రి కొత్తగూడెం ? రూ. 48,354 కోట్లు
8. ఖమ్మం ? రూ. 47,184 కోట్లు
9. సూర్యాపేట్ ? రూ. 38,865 కోట్లు
10. సిద్దిపేట ? రూ. 37,495 కోట్లు

హైదరాబాద్ నగరానికి వెలుపల ఉన్న ప్రాంతాల్లో వేగంగా అభివృద్ధి జరగడం వల్ల రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం, ఉఆఆఖ రెండింటిలోనూ ముందంజలో ఉంది. ఐటీ, రియల్ ఎస్టేట్, పరిశ్రమల విస్తరణ ఈ జిల్లాలో భారీ ఆర్థిక వృద్ధికి దోహదపడుతున్నాయి.

రంగారెడ్డి జిల్లా జనాభా: 24,26,243
హైదరాబాద్ జిల్లా జనాభా: 39,43,323

హైదరాబాద్ జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ, రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి వేగం ఎక్కువగా ఉండటం వల్ల ఆర్థికంగా అది ముందంజలో ఉంది. తలసరి ఆదాయం, జీడీపీ పరంగా హైదరాబాద్ రెండో స్థానంలో నిలవడం నగర ఆర్థిక శక్తిని ప్రతిబింబిస్తోంది. అయితే వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగారెడ్డి జిల్లా తెలంగాణలో ఆర్థిక కేంద్రంగా మారుతున్నట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.

# బలహీనమే తప్పు.. బలికాదు!

హైదరాబాద్, మార్చి 24, తెలంగాణ రాజకీయంలో అందరినీ తొలుస్తున్న ఏకైక ప్రశ్న గులాబీ బాస్‌ల అరెస్టు ఎప్పుడు? . గడప దాటిన ప్రతిచోటా, ప్రతి మీడియా సమావేశంలోనూ రేవంత్ రెడ్డికి ఎదురయ్యే ఈ ప్రశ్న వెనుక ఒక ఉత్కంఠ ఉంది. దానికి కారణం గతంలో రేవంత్ పై కేసీఆర్ చేసిన రాజకీయమే. అయితే, రేవంత్ రెడ్డి చట్టం తన పని తాను చేస్తుంది అనే వ్యూహమే పాటిస్తున్నారు. దీని వెనుక ఒక లోతైన రాజకీయ వ్యూహం దాగి ఉంది. ప్రత్యర్థులను జైలు పాలు చేయడం ద్వారా తక్షణ రాజకీయ మైలేజీ పొందడం కంటే, వారిని రాజకీయంగా నిరాయుధులను చేయడమే లక్ష్యంగా ఆయన అడుగులు వేస్తున్నారుఅరెస్టు అనేది రెండు అంచుల కత్తి. ఒక నాయకుడిని జైలుకు పంపడం ద్వారా అతడిని ప్రజల దృష్టిలో దోషిగా నిలబెట్టాలని అనుకుంటే, అది ఒక్కోసారి అతడిని రాజకీయ బాధితుడి గా మార్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా కేటీఆర్, కేసీఆర్ వంటి నేతల్ని అరెస్టు చేస్తే, అది సోషల్ మీడియా యుగంలో అనూహ్యమైన సానుభూతిని నింపుతుంది. అక్రమ కేసులు పెట్టారనే ప్రచారం జరిగితే, అది బీఆర్ఎస్‌కు సంజీవనిలా మారుతుందని రేవంత్ రెడ్డికి బాగా తెలుసు. అందుకే, ఆవేశంతో సంకెళ్లు వేయడం కంటే, ఆధారాలతో వారిని ప్రజల ముందు దోషులుగా నిలబెట్టడమే మేలని ఆయన భావిస్తున్నారు. కాళేశ్వరం వైఫల్యాలు, ఫోన్ ట్యాపింగ్ అక్రమాలను ప్రజల్లో నిరంతరం చర్చ జరిగేలా చూడటం ద్వారా వారి నైతిక పతనాన్ని శాశ్వతం చేయడమే రేవంత్ అసలు వ్యూహం.తెలుగు నేల రాజకీయ చరిత్ర రేవంత్ రెడ్డి ముందు స్పష్టమైన పాఠాలను ఉంచింది. గతంలో జగన్మోహన్ రెడ్డి 16 నెలల జైలు జీవితం ఆయనకు ప్రజల్లో ఒక విధమైన సానుభూతిని, తద్వారా అధికారాన్ని తెచ్చిపెట్టింది. చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో కూడా ప్రజల్లో వెల్లువెత్తిన మద్దతు, సానుభూతి పవనాలు రాజకీయ సమీకరణాలను మార్చేశాయి. కేసీఆర్ వంటి ప్రాంతీయ సెంటిమెంట్ ఉన్న నాయకుడిని అరెస్టు చేస్తే, అది మళ్లీ తెలంగాణ ఆత్మగౌరవం అనే సెంటిమెంట్‌ను రాజేసే అవకాశం ఉంది. తన పాలనపై దృష్టి పెట్టకుండా కేవలం పగ తీర్చుకుంటున్నారనే ముద్ర పడకుండా, రేవంత్ రెడ్డి అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు.నిజానికి కేటీఆర్‌ను చట్టపరమైన చిక్కుల్లో నెట్టే అవకాశాలు వచ్చినా రేవంత్ ఆచితూచి అడుగు వేయడం వెనుక ఉన్న పక్కా పొలిటికల్ లెక్క ఇదే. జైలు గోడల మధ్య ప్రత్యర్థిని ఒక పొలిటికల్ హీరోగా మార్చడం కంటే, బయటే ఉంచి వారిపై ఉన్న ఆరోపణలను ఎండగట్టడం ద్వారా వారి విశ్వసనీయతను దెబ్బతీయడం అత్యంత ప్రభావవంతమైన మార్గం. జైలుకు వెళ్తే వచ్చే సానుభూతి కంటే, బయట ఉండి సమాధానం చెప్పుకోలేక ఇబ్బంది పడటం వల్ల కలిగే నష్టమే ప్రత్యర్థికి ఎక్కువ. రేవంత్ రెడ్డి తీరు చూస్తుంటే ఆయన కేవలం ఒక దూకుడున్న నాయకుడిగానే కాకుండా, రాజకీయ చదరంగంలో ఎప్పుడు ఏ పావును కదపాలో తెలిసిన పరిణతి చెందిన నాయకుడిగా కనిపిస్తున్నారు.మొత్తానికి రేవంత్ రెడ్డి వ్యూహం స్పష్టంగా ఉంది. ప్రత్యర్థులను జైలులో ఉంచి బలవంతులుగా మార్చడం కంటే, వారి తప్పులను ప్రజల ముందు ఉంచి బలహీనపరచడమే సరైన మార్గమని ఆయన నమ్ముతున్నారు. ఈ వేచి చూసే ధోరణి కాంగ్రెస్ కేడర్‌కు కొంత అసహనం కలిగించినా, దీర్ఘకాలంలో ఇది పార్టీకి మేలు చేస్తుందని ఆయన రాజకీయ లెక్కలు చెబుతున్నాయి. రాజకీయ ప్రత్యర్థులకు సానుభూతి మైలేజీ ఇవ్వకుండా, చట్టపరమైన ప్రక్రియ ద్వారానే అంతిమ తీర్పు వచ్చేలా చూడటం రేవంత్ రెడ్డి మార్క్ పాలిటిక్స్ అనుకోవచ్చు

# వడ్డేర సంఘం నేతల అందోళన..అరెస్టు

హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వేయి కోట్లు నిధులు కేటాయించాలని తెలంగాణ వడ్డెర సంఘం అసెంబ్లీ ముట్టడికి యత్నించింది. పోలీసులు హైదరాబాద్ అసెంబ్లీ మెట్రో స్టేషన్ వద్ద వడ్డేరులను అడ్డుకున్నారు. వడ్డెరలను ఎస్టీ జాబితా లో చేర్చాలని నేతలు కోరారు. వడ్డేరులకు లిపి లేని కారణంగా బీసీ “ఏ”లో చేర్చి వడ్డెరలకు తీరని అన్యాయం చేశారని అవేదన వ్యక్తం చేసారు. దాని ఫలితంగా వడ్డెర్లు సామాజికంగా, ఆర్థికంగా, ఉన్నత విద్య, రాజకీయ రంగాలలో వెనుకబడ్డామని అన్నారు.

# తెరపైకి కంటెస్టెడ్...

నిజామాబాద్, మార్చి 24, రాజకీయాల్లో గెలిచిన నేతలకే పదవి, పలుకుబడి, గౌరవం ఉంటాయి. పనులు చేయించేది, ప్రజల తరఫున సమావేశాల్లో ప్రశ్నించేది కూడా పదవిలో ఉన్నవారే. మెజారిటీ సీట్లు గెలిస్తే అధికారపక్షం అంటారు.. తక్కువ సీట్లు వస్తే ప్రతిపక్షంలో కూర్చుంటారు. ప్రజాస్వామ్యంలో ఇది కామన్. కానీ కరీంనగర్‌లో ఎన్నికల్లో ఓడిన నేతలు కూడా పెత్తనం చెలాయించే వ్యూహం రూపొందిస్తున్నారు. గెలిచిన ప్రజాప్రతినిధులతో సమానంగా 'కంటెస్టెడ్ ఎమ్మెల్యే', 'కంటెస్టెడ్ కార్పొరేటర్' గా స్వయంగా ప్రకటించుకుంటున్నారు. ఈమేరకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటున్నారు. వాహనాలకు స్టిక్కర్లు పెట్టుకుంటున్నారు. విజిటింగ్ కార్డులు ఇస్తున్నారు. ఈ వింత పరిణామం స్థానిక పాలనలో గందరగోళాన్ని సృష్టిస్తుంది.కరీంనగర్ కార్పొరేషన్‌లో 66 డివిజన్లు ఉన్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ కార్పొరేటర్ స్థానాలు గెలిచి పీఠం దక్కించుకుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య తీవ్ర పోటీ జరిగింది. అధికార కాంగ్రెస్ పీఠం కోసం సర్వశక్తులు ఒడ్డినా ప్రజలు కమలం వైపే మొగ్గుచూపారు. ఫలితాల తర్వాత కూడా బీఆర్ఎస్, స్వతంత్ర అభ్యర్థులను కలుపుకుని పీఠం కోసం మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ప్రయత్నాలు చేశారు. కానీ బీఆర్ఎస్ హ్యాండ్ ఇవ్వడంతో కాంగ్రెస్ ఆశలు ఆవిరయ్యాయ. ఇక ఓడిపోయిన నాయకులు పార్టీలోని నామినేటెడ్ పదవుల కోసం పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో 'కంటెస్టెడ్' పేరుతో సొంతంగా లేని పదవులు సృష్టించుకుని అధికారం చెలాయించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం ఇది కొత్త ట్రెండ్‌గా మారింది.ఈమేరకు పెద్ద ఫ్లెక్సీలపై 'కంటెస్టెడ్' ఎమ్మెల్యే/కార్పొరేటర్' అని పేరుపెట్టి రోడ్లపై ఏర్పాటు. మానకొండూరు, కరీంనగర్ కార్పొరేషన్ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయి. కొందరు కార్లపై స్టికర్లు అంటించుకుని అధికారిక స్థాయిలో తిరుగుతున్నారు. మరికొందరు కలెక్టర్లు, ఎమ్మెల్యేల కార్యాలయాల్లో విజిటింగ్ కార్డులతో హాజరవుతుఅన్నరు. స్థానిక సమస్యల సమావేశాల్లో ప్రధాన అతిథులుగా పాల్గొంటున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఓడిపోయిన అభ్యర్థులు ఎక్కువగా ఈ వ్యవహారం నడిపిస్తున్నారు.కంటెస్టెడ్ ట్రెండ్‌ను గెలిచిన ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, అధికార దుర్వినియోగంగా పేర్కొంటున్నారు. పోలీసులకు ఫిర్యాదులు చేస్తూ, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పార్టీ స్థాయిలో డిసిప్లినరీ చర్యలు, పబ్లిక్ హెచ్చరికలు జారీ అవుతున్నాయి. ప్రజల్లో గందరగోళం పెరిగి, నిజ అధికారులను గుర్తించడం కష్టమవుతోంది.

# జల్ జీవన్ మిషన్ 2.0పై భారత ప్రభుత్వంతో ఎంఓయూ చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం

**ఢిల్లీలోని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖలో సంతకాలు చేసిన కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ అధికారులు**

**పల్లెల్లో ప్రతీ ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో జేజేఎం 2.0**

అమరావతి జల్ జీవన్ మిషన్ 2.0పై భారత ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయూ చేసుకుంది. ఢిల్లీలో జరిగిన ఎంవోయూ కార్యక్రమంలో కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ పాల్గొన్నారు. , క్యాంప్ కార్యాలయం నుంచి జూమ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు, వర్చువల్ గా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. 2028 డిసెంబర్ నాటికి 'హర్ ఘర్ జల్' సాకారం చేసేలా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల ఎంఓయూ వుంటుంది.



జల్ జీవన్ మిషన్ కొనసాగిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నేతలు . ప్రతీ ఇంటికి సురక్షిత, స్థిరమైన తాగు నీటిని అందించాలనేది తమ లక్ష్యమని సీఎం చెప్పారు. ఎన్నికల హామీల్లో ఇది కూడా ఒకటని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని పేర్కొన్నారు.

పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనికి కేంద్రం సహకరించాలని సీఎం కోరారు.

ఎంఓయూలో కేంద్ర జల్ శక్తి కార్యదర్శి అశోక్ కుమార్ మీనా, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ పాల్గొన్నారు.

తాజా ఎంఓయూతో మౌలిక సదుపాయాల కల్పన, పంచాయతీల ఆధ్వర్యంలో కుళాయిల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయాలని నిర్ణయించారు. గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థల ఆపరేషన్, మెయింటెనెన్స్కు ఏపీ ప్రభుత్వ ప్రాధాన్యం, 2025 సెప్టెంబర్లో జేజేఎం అమలుపై సమగ్ర విధానాన్ని రాష్ట్రం ప్రకటించింది. తాగునీటి సరఫరా వ్యవస్థల నిర్వహణ బాధ్యతను పంచాయతీలకు అప్పగించారు.

## నేరాల నియంత్రణలో సి సి కెమారాల పాత్ర కీలకం : కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్ నియోజకవర్గం లోని మోండా డివిజన్ ఈస్ట్ మారేడ్ పల్లి టీచర్స్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సి సి కెమారాలను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం కాలనీ వాసులు, పోలీస్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సి సి కెమారాల పాత్ర ఎంతో కీలకమని, కాలనీ అసోసియేషన్ సభ్యులు సామాజిక బాధ్యతతో కెమారాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, సి సి కెమారాలు నేరాలు జరుగకుండా మరియు నేరాలు జరిగినప్పుడు నేరస్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సాయి ప్రకాష్, జనరల్ సెక్రటరీ సుకుమార్, కోశాధికారి సుధీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, గౌరీ శంకర్, అరవింద్ యాదవ్, వైష్ణవి యాదవ్, నందికంటి రవి, అరుణ్ యాదవ్, నర్సింగరావు, బాబూరావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

# మామూళ్ల మత్తులో బెజవాడ ఖాకీలు

విజయవాడ నగరంలో అతి రద్దీగా ఉండే రోడ్లలో ప్రధానమైన రహదారి 5 రూట్. ఈ రూట్ నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. ఉదయం వేళ సాయంత్రం వేళ ఈ రూట్ లో ప్రతినిత్యం ట్రాఫిక్ రద్దీ విపరీతంగా ఉంటుంది. ఉదయం 10 గంటల సమయంలో టైల్స్ లోడుతో వెళ్ళే లారీ 5 రూట్ లోకి వచ్చింది పుష్ప హోటల్ సెంటర్ సిగ్నల్ దాటుకొని నైస్ బార్ సిగ్నల్ వద్దకు చేరింది. ఆ సమయంలో విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ లారీని పక్కకు ఆపి బహిరంగంగా మామూలు తీసుకుని లారీని అక్కడి నుంచి పంపించారు. విజయవాడ నగరంలో ఉదయం సాయంత్రం వేళ ఉండే రద్దీతో వాహన చోదకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్కును క్రమబద్ధీకరించాల్సిన పోలీసులు తమ డ్యూటీ కాదంటూ కేవలం జరిమానాలకే పరిమితమయ్యారు. ఉదయం ట్రాఫిక్ పోలీసులు సాయంత్రం లా అండ్ ఆర్డర్ పోలీసులు రోడ్లపై గుంపులు గుంపులుగా వాహనాలను ఆపుతూ జరిమానాలు విధిస్తున్నారు. జరిమాణాలు విధించడంపై ఉన్న శ్రద్ధ ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో లేదని నగరవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు.. సుప్రీంకోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ సుప్రీం కోర్టు జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియా ధర్మసనం సంచలన తీర్పు ఇచ్చింది. క్రైస్తవ మతంలో కి మారిన వారికి ఎస్సీ హోదా వర్తించదని తీర్పునిచ్చింది. గుంటూరు జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్గా పనిచేస్తున్న వ్యక్తిపై జరిగిన దాడిపై అట్రాసిటీ కేసు నమోదు అయింది. బాధితుడు దశాబ్ద కాలంగా పాస్టర్గా ఉంటున్నారని, ఘటన జరిగిన సమయంలోనూ ప్రార్థనలు చేస్తున్నారని కోర్టు గుర్తించింది. క్రైస్తవ మతంలో కుల వ్యవస్థకు తావులేదని, కాబట్టి అట్రాసిటీ చట్టం కింద ఫిర్యాదు చేసే హక్కు ఉండదని కోర్టు స్పష్టం చేసింది. తహశీల్దార్ ఇచ్చిన కుల ధ్రువీకరణ పత్రం ఉన్నప్పటికీ, మత మార్పిడి తర్వాత ఆ రక్షణ పొందేందుకు అర్హత ఉండదని వ్యాఖ్యానించింది.

**విజయవాడ ,మచిలీపట్నంలో ఏసీబీ సోదాలు**

మచిలీపట్నం ఏఎంవీఐ (ంఓఎవ) పిల్లోట్ల లోకనాథ ప్రసాద్ నివాసాల్లో అవినీతి నిరోధక శాఖ (ంఅః) అధికారులు మంగళవారం ఉదయం ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారన్న ఫిర్యాదుల నేపథ్యంలో విజయవాడ ఏసీబీ అధికారులు ఈ చర్యలకు దిగినట్లు సమాచారం.లోకనాథ ప్రసాద్‌కు సంబంధించిన ఆస్తులపై విచారణలో భాగంగా విజయవాడలోని చుట్టుగుంట (పాత ఎంప్లాయ్‌మెంట్ ఆఫీస్ రోడ్)లో ఉన్న ఆయన నివాసంతో పాటు, ఆయన సోదరుడి ఇంట్లో కూడా అధికారులు ఒకేసారి తనిఖీలు చేపట్టారు.అదేవిధంగా మచిలీపట్నంలోని ఆయన కార్యాలయంలో కూడా ఏసీబీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. ఈ దాడుల్లో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.సోదాలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నెల్లూరు లో మంత్రులకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆత్మీయ స్వాగతం



నెల్లూరు మంగళవారం నెల్లూరు కు వచ్చిన పలువురు మంత్రులకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్వాగతం పలికారు.

మంత్రులు కొల్లు రవీంద్ర, ఎన్ఎండి ఫరూక్, మాజీ మంత్రి టిడిపి నేత మోపిదేవి వెంకటరమణకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారుత. నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో భేటి అయ్యారు. తరువాత ట్లో నెల్లూరు కలెక్టరేట్లో తిక్కన ప్రాంగణంలో మంత్రుల ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించారు.

# అనితమ్మపై అంతులేని అభిమానం

**- ఏటా హోం మంత్రి అనితకు వినూత్నంగా బర్త్ డే విషెష్**

**- ఈసారి స్కూబా డైవింగ్ చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ యువ నాయకుడు అడవిరాజు**

రాష్ట్ర హోం మంత్రి అనిత జన్మదిన సందర్భంగా విశాఖలోని సాగర జలాల అడుగుభాగంలో స్కూబా డైవింగ్ చేస్తూ మంత్రి అనిత చిత్రపటాన్ని ప్రదర్శించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు టిడిపి యువ నాయకుడు వాసపల్లి అడవిరాజు. ఎస్ రాయవరం మండలం కొత్త రేవుపోలవరం గ్రామానికి చెందిన అడవిరాజు, తన అభిమాన నాయకురాలిపై ఉన్న గౌరవాన్ని వినూత్నంగా వ్యక్తపరిచారు. సముద్రపు లోతుల్లో స్కూబా డైవింగ్ ద్వారా మంత్రి అనితకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడం స్థానికంగా ఆకర్షణగా మారింది.గత సంవత్సరం కూడా అడవిరాజు సైకత శిల్పం రూపొందించి మంత్రి అనితకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసారి మరింత భిన్నంగా ఆలోచించి సముద్ర గర్భంలో చిత్రపట ప్రదర్శన చేసి హోం మంత్రికి గ్రాండ్ విషెష్ చెప్పారు.




# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ఒంటిమిట్ట / తిరుపతి, 2026 మార్చి 24 ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో సంప్రదాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అర్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 8 గంటల నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా గర్భాలయం, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ గరుత్మంతుని సన్నిధులు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితరాలను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు.అనంతరం ఉదయం 11.30 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.

# మార్చి 25న " హరిద్రా ఘటనం" తో ఒంటిమిట్ట శ్రీరాముని కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం

తిరుపతి/ ఒంటిమిట్ట 2026 మార్చి 24 ఒంటిమిట్ట శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవాలు మార్చి 25న "హరిద్రా ఘటనం"(పసుపు దంచే కార్యక్రమం) తో అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ఉదయం గర్భాలయం లోపల పసుపు కొమ్ములకు, రోళ్ళు, రోకళ్లకు స్వామి పాదాల చెంత ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పసుపు కొమ్ములను పోసి సాంప్రదాయ బద్ధంగా రోలులో దంచనున్నారు. తద్వారా శ్రీ సీతా రామ కల్యాణ మహోత్సవ ఏర్పాట్లు ప్రారంభమవుతాయి. పసుపు దంచే కార్యక్రమంలో వచ్చిన పసుపును ఉత్సవరులకు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో తలంబ్రాల తయారీకి ఉపయోగిస్తారు.

## మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ అవగాహన కార్యక్రమం



మద్దికేర: మద్దికేర మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ రఘురామిరెడ్డి,వైద్యాధికారులు డాక్టర్ శ్రీలక్ష్మి,డాక్టర్ రాగిణి ల ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ బుధవారం రోజు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మాట్లాడుతూ క్షయ ఒక అంటువ్యాధి అని,క్షయ రోగి దగ్గినప్పుడు,తుమ్మినప్పుడు క్షయ క్రిములు గాలి ద్వారా ఇతరులకు వ్యాపిస్తాయని,రెండు వారాలకు మించి దగ్గు ఉండడం జ్వరం ఉన్నచో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని, క్షయ నిర్ధారణ పరీక్షలు,చికిత్స ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి జిలాని,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో మళ్ళీ భారీ అగ్నిప్రమాదం..

అమరావతిలో మరో భారీ అగ్నిప్రమాదం కలకలం రేపింది. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో తుళ్లూరు మండలం రాయపూడి వద్ద భారీగా మంటలు ఎగసిపడ్డాయి. రాజధాని పనుల కోసం మేఘా ఇంజినీరింగ్ సంస్థ నిల్వ ఉంచిన పైపులకు నిప్పంటుకోవడంతో అవి పూర్తిగా దగ్ధమయ్యాయి. దట్టమైన పొగ చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే మూడు అగ్నిమాపక శకటాలు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయి. అయితే, కొన్ని రోజుల క్రితమే వెలగపూడి సమీపంలో ఎల్ అండ్ టీ సంస్థకు చెందిన కోట్ల విలువైన పైపులు ఇలాగే అగ్నికి ఆహుతైన విషయం తెలిసిందే. ఆ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమగ్ర విచారణకు ఆదేశించినప్పటికీ, ఆ దర్యాప్తు పూర్తికాకముందే ఇప్పుడు అదే తరహాలో మరో ప్రమాదం జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది.వరుస ఘటనల నేపథ్యంలో ఇవి ప్రమాదవశాత్తు జరుగుతున్నాయా లేక రాజధాని పనులను అడ్డుకునేందుకు జరుగుతున్న కుట్రలా అనే కోణంలో చర్చ మొదలైంది. కాంట్రాక్టు సంస్థల నిర్లక్ష్యం కూడా ఒక కారణమై ఉండవచ్చనే విమర్శలు వినిపిస్తున్నాయి. తాజా ఘటనపై ప్రాథమిక విచారణ చేపట్టిన అధికారులు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరగలేదని నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి, ఫోరెన్సిక్ బృందాల సహాయంతో ఆధారాలు సేకరిస్తూ దర్యాప్తు ముమ్మరం చేశారు.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి

## మార్చి 26న అంకురార్పణ, 27న ధ్వజారోహణం- ఏప్రిల్ 1న శ్రీ సీతారాముల కల్యాణం

## టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం



బద్వేలు ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని టిటిడి జెఈవో వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులను పరిశీలించి, అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సందర్భంగా జెఈవో అధికారులతో కలిసి శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయం ముందు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంటశాల, ముడి సరుకులు నిల్వ ఉంచే షెడ్లను పరిశీలించి, సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా భక్తులకు అన్నప్రదాలు పంపిణీ చేసేందుకు వీలుగా టేబులు, కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయంలోను, యాగశాలలో మరమత్తు పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. టిటిడి స్థానిక ఆలయాల్లో ఏ విధంగా అయితే శ్రీవారి సేవకుల సేవలు వినియోగించుకుంటున్నారో అదేవిధంగా ఒంటిమిట్ట కోదండరామస్వామివారి ఆలయంలో వినియోగించుకోవాలని సూచించారు. ఆలయ ప్రాంగణం సమీపంలో ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాల వేదికను పరిశీలించారు. అనంతరం కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. భక్తులకు తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించే 17 కౌంటర్లు, ప్రవేశ, నిష్క్రమణ గేట్లను పరిశీలించారు. కల్యాణ వేదిక ప్రాంగణంలోని వసతి సముదాయం వద్ద ఉన్న జల ప్రసాదమును వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కల్యాణ వేదికకు నలువైపులా పచ్చదనానికి ప్రాముఖ్యత



ఇచ్చేలా తీర్చిదిద్దాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు రోడ్డు ఇరువైపుల మొక్కలు పెంచాలని సూచించారు. కళ్యాణ వేదిక వద్ద విఐపిలు బస చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలన్నారు. కల్యాణ వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసే తాత్కాలిక వంటశాల స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.

అటు తర్వాత జేఈవో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, భక్తులకు సౌకర్యవంతంగా క్యూలైన్లు, వసతి షెల్టర్లు, సూచిక బోర్డులు, తాగునీటి సౌకర్యం, తదితర ఇంజనీరింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. రథం తిరిగే వీధులను, ముఖ్యంగా మాడ వీధుల్లో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా కటౌట్లు, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి అన్ని విభాగాల సిబ్బందిని డిప్యూటేషన్ పై నియమించాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాం కలుగకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు, నిపుణులైన వైద్య సిబ్బంది, మందులు, అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా నిరంతరాయంగా శ్రీరామనామం ప్రసారం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలకు ముందు 10 రోజులపాటు ప్రచార రథాల ద్వారా పరిసర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, బ్రహ్మోత్సవాల కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు.

స్వామివారి కల్యాణానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అన్నప్రసాదాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం కలిగించడానికి విరివిగా మజ్జిగ, తాగునీరు పంపిణీ చేయడానికి అవసరమైన కౌంటర్లు సిద్ధం చేసుకోవాలన్నారు. టీటీడీ విజిలెన్స్ అధికారులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని భద్రత, పార్కింగ్ ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల వాహన సేవలను భక్తులు వీక్షించేందుకు వీలుగా ఎల్.ఈ.డి స్క్రీన్ లు ఏర్పాటు చేయాలని, హిందూధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనము ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల వాహన సేవల ముందు హిందూ ధర్మ ప్రచార పరిషత్ భజన బృందాలచే ఆకట్టుకునేలా ప్రదర్శనలు ఉండాలని, అలాగే కల్యాణోత్సవం రోజున చక్కటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.

ఒంటిమిట్ట ఆలయ పునఃనిర్మాణానికి కృషి చేసిన వావికొలను సుబ్బారావు రచించిన కీర్తనలను ముద్రించి, పుస్తకాలను భక్తులకు పంపిణీ చేయాలన్నారు. టీటీడీ ప్రజా సంబంధాల విభాగం ఆధ్వర్యంలో సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు

# ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం

## రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల నియంత్రణ, వేసవి కాలంలో పిల్లల రక్షణపై ప్రత్యేక దృష్టి: జిల్లా ఎస్పీ డి. జానకి,




మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, మంగళవారం అడ్డాకల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి మరియు స్టేషన్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నేరాల నియంత్రణలో అప్రమత్తంగా ఉండి, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “అరైవ్ అలైవ్ (ంతీతీతిలవ ంశ్రీతిలవ)” కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి అని, హెల్మెట్ వినియోగం, అతివేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే విషయాలపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని పేర్కొన్నారు.

అలాగే మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. మహిళలు, పిల్లలు మరియు వృద్ధుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇకపోతే, ప్రస్తుతం ప్రారంభమవుతున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, చిన్నపిల్లలు సెలవుల సమయంలో అజాగ్రత్తగా ప్రమాదకర చర్యల్లో పాల్గొనకుండా ఉండేలా తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని అడ్డాకల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కి సూచించారు. ముఖ్యంగా నీటి ప్రాంతాలు, అగ్ని సంబంధిత ప్రమాదాలు మరియు ఇతర అనవసర కార్యకలాపాల నుండి పిల్లలను దూరంగా ఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడ్డాకల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# దివ్యాంగుల దీక్షకు బీఆర్ఎస్ మద్దతు



హైదరాబాద్ అసెంబ్లీ బయట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను దివ్యాంగులు కలిసారు. కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులను మోసం చేసిందని కేటీఆర్ కి వినతిపత్రం అందజేసారు. బుధవారం నాడు ఇందిరాపార్కు వద్ద దివ్యాంగుల నిరసన దీక్షకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటంచింది.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలు నెరవేర్చాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. దివ్యాంగులు కూడా రోడ్డుపైకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్నారు. దివ్యాంగులకు ఎన్నికలకు ముందు ఏదైతే హామీలు ఇచ్చారో.. ఆ హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు.

ఎన్నికలకు ముందు దివ్యాంగులకు రూ. 6,000 పెన్షన్ ఇస్తానని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట తప్పింది. బీఆర్ఎస్ హయాంలో దివ్యాంగుల సంక్షేమ కోసం ఎంతో కృషి చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దివ్యాంగుల సంక్షేమం గంగలో కలిసిపోయింది. దివ్యాంగులు నానా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఏర్పడింది. నెల నెలా వచ్చే పెన్షన్ కూడా సరైన సమయానికి దివ్యాంగులకు అందడం లేదు. ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడుతాం. శాసనసభలో దివ్యాంగుల సమస్యలపై ప్రస్తావిస్తాం. బుధవారం దివ్యాంగులు చేపట్టే నిరసన దీక్షకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుంది. దివ్యాంగుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని అన్నారు..

## కొలువుదీరిన అయ్యప్ప స్వామి: మణికంఠుని దివ్య ధామం



కోహెడ సిద్దిపేట జిల్లా కోహడ మండలం కోహెడ గ్రామంలో భక్తితో అడుగువేసి ముక్తిని పొందే మార్గం మన అయ్యప్ప స్వామి ఆలయం.మాలాధారుల దీక్ష, ప్రముఖుల ప్రోత్సాహం, గ్రామస్తుల కృషితోకోహెడ గ్రామంలో వెలిసిన ఆ శబరీశుని మందిరం భక్తకోటికి ఆధ్యాత్మిక నిలయం.ధర్మశాస్తా దీవెనలు మనందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూలక్ష్యం గొప్పదైతే దైవమే తోడై వస్తారు.మాలాధారుల సంకల్పం నెరవేరిన వేళ, కోహెడ మంగళ నామాలతో మారుమ్రోగుతున్న వేళఆలయ నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ స్వామి వారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షిస్తూస్వామియే శరణం అయ్యప్ప.కోహెడ గ్రామ చరిత్రలో ఒక మధుర ఘట్టం..అందరి సహకారంతో, నిష్టతో నిర్మితమైన శ్రీ అయ్యప్ప స్వామి వారి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం కనుల పండుగగా జరిగింది.

# బీమా సొమ్ము కోసం ఘాతుకం



వికారాబాద్ పరిగి మండలం రూఫ్ సింగ్ తాండాలో దారుణం జరిగింది. సర్పంచ్ భర్త హన్మంతు మొదటి భార్య కుమారుడు అనార్ సింగ్ ఆస్థి పంపకం రైతు బీమ డబ్బుల కోసం దారుణానికి ఒడిగట్టాడు. అనార్ సింగ్ తల్లి సంవత్సరం క్రితం మృతి చెందింది. తల్లి మృతి తో వచ్చిన రైతు బీమా డబ్బుల విషయంలో తండ్రితో అనార్ సింగ్ గొడవ పడ్డాడు. రైతు బీమా డబ్బులు మొదటి భార్య కొడుకు అనార్ సింగ్ కు ఇవ్వనని తండ్రి హన్మంతు నిరకాకరించాడు. హన్మంతు రెండవ భార్య సర్పంచ్. సర్పంచ్ రమణి బాయ్ కుటుంబం పై అర్ధరాత్రి పెట్రోల్ పోసి నిప్పంటించాడు మొదటి భార్య కొడుకు అనార్ సింగ్. పరిస్థితి విషమం ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రి కి తరలించారు. పోలీసుల అదుపులో నిందితుడు అనార్ సింగ్.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సర్పంచ్ రమణి బాయ్ ,భర్త హన్మంతు, కొడుకులు వెంకటేష్ ,శివ ల పరిస్థితి విషయంగా వుంది.....

# గ్యాస్ సరఫరాలోనిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి గ్యాస్ సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.సీతారాంపూర్ లోని నిర్మల భారత్ గ్యాస్ ఏజెన్సీ గోదాములో మంగళవారం ఆకస్మిక చేశారు. గృహ వినియోగదారుల, వాణిజ్య పరమైన సిలిండర్ల బుకింగ్, స్టాక్ నిల్వలు, రోజు వారీ సరఫరా తదితర వివరాలు ఆరా తీశారు. రిజిస్టర్లు తనిఖీ చేశారు ఆస్పత్రులకు సరఫరా అవుతున్న సిలిండర్లు, వాణిజ్యప్రమైన, గృహ అవసరాల సిలిండర్ల సరఫరా వివరాలు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్యాస్ సరఫరా చేయాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించినా, అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. స్టాక్ నిలువలు, బుకింగ్ సంఖ్య తదితర వివరాలను ఎప్పటికప్పుడు పౌరసరఫరాల శాఖ కార్యాలయానికి తెలియజేయాలని డీలర్లకు సూచించారు.కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు ఉన్నారు.

# ప్రధానమంత్రి త్వరలో రష్యా పర్యటనకు మోదీ



ఈ ఏడాది ప్రధాని నరేంద్ర మోదీ రష్యాలో పర్యటించనున్నారని, ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ వెల్లడించారు. ఆయన పర్యటన కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. ఇండియా, రష్యా మధ్య జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో లావ్రోవ్ మాట్లాడుతూ. రెండు దేశాల మధ్య కాల పరీక్షకు నిలిచిన స్నేహమని కొనియాడారు. గతేడాది డిసెంబర్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ రెండు రోజుల పాటు ఇండియాలో పర్యటించిన సంగతి తెలిసిందే.

# హామీల అమలులో “కూటమి” చిత్తశుద్ధేది ?

## -పిఆర్సీ అమలు, బకాయిల చెల్లింపులో జాప్యమెందుకు !
## -రిలే దీక్షలో యుటిఎఫ్ నేత మాదన విజయ కుమార్, జేపీసీ నేత నరసింహారెడ్డి




బద్వేలు కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీల అమలులో చిత్తశుద్ధి లేదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్, ఏపీ జెఎసి బద్వేలు తాలూకా కన్వీనర్ నరసింహారెడ్డి విమర్శించారు.మంగళవారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పిఆర్సీని అమలు చేయాలని, ఆర్థిక బకాయిలను తక్షణం చెల్లించాలని, పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం తాలూకా కేంద్రాలలో రిలే దీక్షల కార్యక్రమంలో భాగంగా బద్వేలులోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, ఏపీ జెఎసి బద్వేలు తాలూకా చైర్మన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉద్యోగ ఉపాధ్యాయులకు అనేక హామీలనిచ్చిన కూటమి ప్రభుత్వం మాట తప్పిందన్నారు. అధికారం చేపట్టగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఆర్థిక బకాయిలను రోడ్ మ్యాప్ ప్రకటించి ఆరు నెలలలోగా చెల్లిస్తామని, పెండింగ్ డిఏ లను విడుదల చేస్తామని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ఆర్భాటంగా హామీలిచ్చారన్నారు. కూటమి నేతల మాటలు నిజమని నమ్మి కూటమి ప్రభుత్వం గద్దెనెక్కడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరిస్తే ఉద్యోగుల అండదండలతో గద్దెనెక్కిన కూటమి పెద్దలు ఉద్యోగుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. పిఆర్సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లు కావస్తున్నదని, కనీసం ప్రభుత్వం పిఆర్సీ కమిషన్ ను నియమించేందుకు ప్రయత్నించడం లేదని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వ హయంలో నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ రాజీనామా చేసి ఏడాదిన్నర కాలం కావస్తున్నా పిఆర్సీ చైర్మన్ ను నియమించేందుకు మీనమేషాలు లెక్కిస్తున్నదని విమర్శించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలలో కేవలం 8500 కోట్ల రూపాయలను మాత్రమే చెల్లించి, బకాయిలన్నింటినీ చెల్లించామని ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన మిగతా 30 వేల కోట్ల బకాయిల సంగతేంటని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. డిఏలు చెల్లించకపోతే ఉద్యోగులు ఎలా జీవిస్తారని ప్రతిపక్ష హోదాలో అప్పటి ప్రభుత్వాన్ని నిలదీసిన కూటమి పాలకులు మూడు డీఏలను పెండింగ్ లో ఉంచిన సంగతి మర్చిపోయారా అని నిలదీశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు, పాత పెన్షన్ అమలు విధానంపై ఈ రెండేళ్ల కాలంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని పదేపదే ప్రకటించుకుంటున్న కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రభుత్వంలో, ప్రజలలో భాగమనే విషయాన్ని మరిచినట్టున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 12వ పిఆర్సీని ఏర్పాటు చేయడంతో పాటు పిఆర్సీ అమలయ్యే వరకు 29 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని, ఆర్థిక బకాయిలతో పాటు పెండింగ్ డిఏలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏప్రిల్ 1, 2 తేదీలలో జిల్లా కేంద్రంలో, ఏప్రిల్ 15 నుండి 19 వరకు రాష్ట్ర కేంద్రంలో రిలే దీక్షలను చేపడతామని, అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే ఏప్రిల్ 28 తేదీ ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహించి సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

# మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం

## కొన్ని చోట్ల ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన



హైదరాబాద్ మార్చ్ 24 ;మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయి భారీ వర్షం కురిసింది. కొన్ని చోట్ల ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వాన కూడా పడింది. మియాపూర్, కూకట్‌పల్లి, బోరబండ, చందానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, పటాన్‌చెరు, బాచుపల్లి వంటి పలు ప్రాంతాల్లో రాళ్ల వర్షంతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. అమీర్‌పేట్, బేగంపేట్, ఎస్ఆర్ నగర్, సికింద్రాబాద్, యూసుఫ్‌గూడ, మణికొండ, బోరబండ, చందానగర్ పలు ప్రాంతాల్లో మోస్తారు వర్షం కురిసింది. కార్యాలయాల నుండి ఇంటికి వెళ్లే సమయంలో వర్షం పడటంతో ఐటీ కారిడార్‌తో పాటు ప్రధాన రహదారులన్నీ జలమయమై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అకస్మాత్తుగా కురిసిన ఈ భారీ వానతో రోడ్లు జలమయమై, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రానున్న 2-3 రోజులు తెలంగాణలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ (×వీణ) యెల్లో అలర్ట్ జారీ చేసింది.

# దేశంలోని ప్రముఖులను హతమారుస్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ కు బెదిరింపు ఈ మెయిల్



న్యూ ఢిల్లీ మార్చ్ 24 ;దేశంలోని ప్రముఖులను హతమారుస్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు ఒక బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. దీంతో ఈ అంశంపై భద్రతా సిబ్బంది, అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు చేపట్టారు. మంగళవారం తనకు బెదిరింపు మెయిల్ వచ్చిందని స్పీకర్ విజేందర్ గుప్తా అధికారులకు తెలిపారు. దేశంలోని ప్రముఖులను హతమారుస్తామని పేర్కొంటూ ఆ మెయిల్ వచ్చింది.అందులో ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జై శంకర్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సందు వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అలాగే ఢిల్లీ అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్‌లకు కూడా బాంబు బెదిరింపు వచ్చింది. దీనిపై సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది, అధికారులు వెంటనే అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్లలో బాంబ్ స్క్వాడ్‌తో, డిస్పోజబుల్ టీమ్స్‌తో తనిఖీలు చేపట్టారు. అసెంబ్లీ ప్రాంగణం, మెట్రో స్టేషన్ పరిసరాల్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ప్రాంతం మొత్తం హై అలర్ట్ కొనసాగిస్తున్నారు. అయితే, ఇలాంటి బెదిరింపులు రావడం సహజమే అని, అలాగని వాటిని తేలిగ్గా తీసుకోలేమని, అందుకే భద్రతను కట్టుదిట్టం చేశామని ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్ అన్నారు.ఈ బెదిరింపులపై తామేమీ భయపడటం లేదని, అసెంబ్లీ సమావేశాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. పరిస్థితి అదుపులోనే ఉందని, భద్రత విషయంలో ఎలాంటి ఆందోళనా అవసరం లేదని బీజేపీ ఎమ్మెల్యేలు అన్నారు. ఇక ఢిల్లీ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా సీఎం రేఖా గుప్తా కూడా అసెంబ్లీకి చేరుకున్నారు. బెదిరింపు ఈ మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు ఆరాతీస్తున్నారు.

# ఎస్కార్ట్స్ నుంచి వరి సాగు కోసం ప్రత్యేక ‘శౌర్య’ ట్రాక్టర్ విడుదల




హైదరాబాద్, మార్చి 24 : వ్యవసాయ యంత్రాలు, నిర్మాణ పరికరాల తయారీలో అగ్రగామి సంస్థ అయిన ఎస్కార్ట్స్ కుబోటా లిమిటెడ్ పవర్ ట్రాక్ శౌర్య పేరుతో కొత్త ‘సౌత్ స్పెషల్’ వరి ట్రాక్టర్ సిరీస్‌ను విడుదల చేసినట్లు ఎస్కార్ట్స్ కుబోటా చైర్మన్, ఎండీ నిఖిల్ నందా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్కార్ట్స్ కుబోటా చైర్మన్, ఎండీ నిఖిల్ నందా మాట్లాడుతూ ఈ సిరీస్‌లో 39 హెచ్‌పి నుండి 52 హెచ్‌పీ విభాగాలలో ఐదు వేర్వేరు రకాలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. డెప్యూటీ ఎండీ అకిరా కాటూ మాట్లాడుతూ భారత దేశంలో ఎస్కార్ట్స్ కుబోటా సంస్థ కుబోటా, ఫామ్‌ట్రాక్, పవర్‌ట్రాక్ అనే మూడు బ్రాండ్‌ల పేరుతో ట్రాక్టర్లను విక్రయిస్తున్నట్లు తెలిపారు. హోల్ టైమ్ డైరెక్టర్, సీఎఫ్ఓ భరత్ మదన్ మాట్లాడుతూ ఇది తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలోని వరి సాగు ప్రాంతాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొట్ట మొదటి వరి, మాగాణి ప్రత్యేక సిరీస్ అన్నారు. బిజినెస్ డివిజన్ చీఫ్ ఆఫీసర్ నీరజ్ మెహ్రా మాట్లాడుతూ ఈ ఆవిష్కరణ ద్వారా కీలకమైన వ్యవసాయ యాంత్రీకరణ విభాగంలో కంపెనీ తన ఉనికిని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. పవర్ ట్రాక్ బ్రాండ్ ద్వారా ఈ రకమైన ప్రత్యేక శ్రేణిని పరిచయం చేయడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు.

# క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సి హక్కులు కోల్పోతారు

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు



న్యూ ఢిల్లీ ,ఆర్చ్ 24 మతమార్పిడి అనంతరం ఎస్సిల హక్కుల గురించి సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సి హక్కులు కోల్పోతారని సుప్రీం తెలిపింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలు కాకుండా వేరే మతాన్ని అనుసరించే ఏ వ్యక్తి కూడా షెడ్యూల్ కులంలోకి రారని పేర్కొంది. వేరే ఏ మతంలోకి మారినా షెడ్యూల్ కుల హోదాను కోల్పోతారని వెలువరించింది. క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తి షెడ్యూల్డ్ కాస్ట్ హక్కులను కోల్పోతారని ఎపి హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు సమర్ధించింది. మత మార్పిడి తరువాత ఎస్సి హక్కులు కొనసాగవని జస్టిస్ పికె మిశ్రా, జస్టిస్ ఎన్వి అంజారియా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పునిచ్చింది. రాజకీయ విశ్లేషణ పుస్తకాలు స్థానిక ఈవెంట్ ప్రమోషన్లు రాష్ట్ర వార్తలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం గ్రామంలో చింతాడ ఆనంద్ అనే వ్యక్తి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా చర్చి నిర్వహిస్తున్నాడు. నిబంధనలకు విరుద్ధంగా ఆనంద్ చర్చి నిర్వహిస్తున్నాడని అక్కల రామిరెడ్డి, ఇతరులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో వారిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కింద ఆనంద్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సవాల్ చేస్తూ రామిరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. ఆనంద్ వ్యక్తి అనే వ్యక్తి పాస్టర్‌గా మారాడని, ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులు వర్తించవని హైకోర్టులో పిటిషన్‌లో వివరించాడు. షెడ్యూల్ కులాల రాజ్యాంగం 1950లోని మూడోవ నిబంధన ప్రకారం హిందువు కాని వ్యక్తి ఎలా కులానికి చెందుతాడని కోర్టు ప్రశ్నించింది. పుట్టుకతో హిందువు అయినప్పటికి అతడు వేరే మతంలోకి మారడని, ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందిన వాడు కాదని హైకోర్టు తీర్పు ఇచ్చింది. హిందు మతంలో కుల ప్రస్తావన ఉంది కానీ మహమ్మదీయ, క్రైస్తవ మతంలో కుల ప్రస్తావన లేదని తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. భారత దేశ ఉన్నత న్యాయం స్థానం కూడా హైకోర్టు తీర్పును సమర్థించడంతో ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులు కొట్టివేయాలని ఆదేశాలు జారీ చేసింది.

# నన్ను బుజ్జగించలేదు... ఇలా వచ్చి అలా వెళ్తున్నారు అంతే: జీవన్ రెడ్డి



జగిత్యాల మార్చ్ 24 : తనది పూలబాట కాదు.. ముళ్లబాట అని ఎంఎల్ సి జీవన్ రెడ్డి తెలిపారు. తనకు పిసిసి చీఫ్ పదవి రాకుండా చేసినా బాధపడలేదని అన్నారు. జగిత్యాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధిష్టానం తనను బుజ్జగించలేదని, కాంగ్రెస్ పార్టీ వీడి వెళ్తున్నానని తెలిసి..ఇలా వచ్చి అలా వెళ్లారని జీవన్ రెడ్డి చురకలంటించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని సంతోషపడ్డానని, రేవంత్ రెడ్డి కు పిసిసి చీఫ్, సిఎం భట్టి విక్రమార్కకి సిఎల్ పి లీడర్, డిప్యూటీ సిఎం ఇచ్చారని తెలియజేశారు. మరి తాను మండలి నేతను కాదా? తనకెందుకు అన్యాయం చేశారు? అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. తన పదేళ్ల ఒంటరి పోరును అధిష్టానం చిన్నచూపు చూసిందని, పార్టీ ఫిరాయింపుల్లో మనకు మాజీ సిఎం కెసిఆర్ ఆదర్శం కాదు కదా? అని.. అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలు ఏంటి? మనం చేస్తున్నదేంటీ? అని..కెసి వేణుగోపాల్ వంటి నేత ఇచ్చిన హామీ అమలు కాకపోతే పార్టీ ఎందుకు? అని.. ప్రశ్నించారు.

# ఆరు నెలల జీతాలు రాక ఎదురుచూస్తున్న ఉద్యోగులు



**ములుగు జిల్లా ప్రజా బలం ప్రతినిధి మార్చి 24**ఏటూరు నాగారం సామాజిక వైద్యశాలలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ కింద ఎస్ ఎన్ సి యు నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ సపోర్టింగ్ స్టాఫ్
ఉద్యోగులకు ఆరు నెలలుగా జీతాలు రాక కుటుంబ పోషణ భారంగా మారిందని పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన మంత్రులకు జీతాల గురించి వినతి పత్రాలు సమర్పించిన ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న ఉద్యోగులకు జీతాలు వేయలేని పరిస్థితి ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగుల బాధలను అర్థం చేసుకొని జీతాలు వెంటనే విడుదల చేయాలని కోరారు లేని పక్షాన పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్త సమ్మె సమ్మె కార్యక్రమం చేస్తామని అన్నారు
ఈ కార్యక్రమంలో గంగాధర్ భద్రయ్య బతుకమ్మ హాసీనా సుమలత రాకేష్ దేవేందర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ రహదారుల విస్తరణలో భూ సేకరణ త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24 :** మంచిర్యాల జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా చేపట్టిన భూసేకరణకు సంబంధించి దరఖాస్తుల పరిష్కారం పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాస్ రావు తో కలిసి సందర్శించి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అభివృద్ధిలో భాగంగా భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన 63,163జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్న మణికొండ బి ఆర్ ఎస్



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 24 మార్చి 2026**భారత రాష్ట్ర సమితి మణికొండ నాయకులు సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ సంబంధిత అధికారులకు అంబేద్కర్ భవన్, బుల్కాపూర్ నాలా, వీధి వ్యాపారస్తుల విక్రయ కేంద్రాల ఏర్పాటు, పందెంవాగు బాక్స్ డ్రైన్ కట్టడం, టీం.4 బిల్డర్స్ పై చర్య, ఇండ్ల మధ్యలో రెడీమిక్స్ సిమెంట్ ప్లాంట్లకు అనుమతి నిరాకరణ, ట్రాఫిక్ సమస్య ఉన్న రహదారుల్లో వైన్ షాపులకు అనుమతి నిరాకరణ, సమీకృత సమగ్ర మార్కెట్ ఏర్పాటు తది తర అంశాలపై పలుమార్లు పిర్యాదు చేసినను స్థానిక అధికారుల నుండి స్పందన కరువైనదనీ, అధికారులు ప్రజా సౌకర్యార్థం సంబంధిత పనులు చేపట్టాలని లేనియెడల ప్రజా స్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమం చేపట్టగలమనీ హెచ్చరిస్తూ, మంగళవారం రోజున శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయమునకు వెళ్లి మెమొరాండం ను సమర్పించడం జరిగినదనీ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ పరచారు. అందులో భాగంగా మునిసిపల్ అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ అమృతను కలసి పార్కుల బాగోగులకు సంబంధించి మాట్లాడడంలో భాగముగా నెమిలి నగరు పార్క్ మరియు పుప్పాలగూడ బాలాజీ నగర్ లోని పి వి నరసింహారావు పార్కు అభివృద్ధి విషయం చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాద్ రెడ్డి, యలాల కిరణ్, భాను చందర్, సుమనళిని, నూకల మంజు, దేవి ప్రియ తది తరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన మంచిర్యాల ఎమ్మెల్యే సాగరన్న



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24 :** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని ఎల్ ఐ సీ కాలనీ కి చెందిన ఏ.రాజేశ్వరి కి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం 2,50,000/- రూపాయల ఎల్ ఓ సీ వారి కుటుంబ సభ్యులకు అందజేసిన మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు.ఈ సందర్భంగా లబ్ధిపొందిన వారు మాట్లాడుతూ...స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు,స్థానిక నాయకులకు మా కుటుంబ సభ్యుల మేము రుణపడి ఉంటా మేము రుణపడి ఉంటామని తెలిపారు.

# ప్రాణాల అంచున నిలిచిన తల్లి శిశువు

## యశోద మలక్పేట్ వైద్యుల సమయోచిత చికిత్సతో ఇరువురి ప్రాణాలూ సురక్షితం

**ఖమ్మం ప్రతినిధి మార్చి 24 (ప్రజా బలం)** ఖమ్మం ప్రాణాలకు ముప్పుగా మారే అత్యంత క్లిష్ట గర్భధారణను విజయవంతంగా నిర్వహించి, ముందుగానే జన్మించిన శిశువును సైతం సురక్షితంగా కాపాడిన ఘటన వైద్య రంగంలో విశేషంగా నిలిచింది. అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న గర్భిణి, అలాగే పుట్టిన వెంటనే శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొన్న ప్రీటర్మ్ శిశువును యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ,మలక్పేట్ వైద్యులు తమ నైపుణ్యం, అత్యాధునిక సాంకేతికతతో కాపాడారు. 32 ఏళ్ల గర్భిణికి బైకోర్నుయేట్ యూటరస్, షార్ట్ సర్విక్స్, మధుమేహం, థైరాయిడ్, రక్తహీనత వంటి అనేక క్లిష్ట సమస్యలు ఉండటంతో పాటు గతంలో గర్భధారణలో ఇబ్బందులు ఎదురైన చరిత్ర ఉండటంతో ఈ కేసు వైద్యులకు సవాలుగా మారింది. గర్భస్రావం లేదా ముందస్తు ప్రసవం జరిగే ప్రమాదం ఉన్న నేపథ్యంలో, డా. జ్యోత్స్న ఆధ్వర్యంలోని వైద్య బృందం సమయానికి స్పందించి అత్యాధునిక లాపరోస్కోపిక్ అబ్డామినల్ సర్క్లాజ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. అలాగే బ్లాడర్ డిసెక్షన్ సిస్టోస్కోపీ యూరెటరోస్కోపీ వంటి ప్రక్రియలను కూడా సమర్థవంతంగా పూర్తి చేశారు. రోగిలో ఉన్న రక్తహీనతను తగ్గించేందుకు రక్తం ఎక్కించడంతో పాటు,




నిరంతర ఫీటల్ మానిటరింగ్ ద్వారా గర్భస్థ శిశువు ఆరోగ్యాన్ని కాపాడారు. తరువాత 34 వారాల్లో గర్భిణికి ఫీటల్ డిస్ట్రెస్ ఏర్పడటంతో అత్యవసర సిజేరియన్ ద్వారా శిశువును ప్రసవించారు. 2.13 కిలోల బరువుతో జన్మించిన శిశువుకు పుట్టిన వెంటనే శ్వాస సమస్యలు తలెత్తడంతో ఎన్ ఐ సి యు లో చేర్పించి ప్రత్యేక చికిత్స అందించారు. డా. సత్యప్రియ సాహూ పర్యవేక్షణలో శిశువుకు సిపిఏపి ద్వారా శ్వాస సహాయం జాండీస్‌కు ఫోటోథెరపీ హైపోకాల్సీమియాకు మందులు అందించడంతో శిశువు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. కేవలం 38 గంటల్లోనే శ్వాస సమస్య తగ్గిపోవడం క్రమంగా తల్లిపాలను స్వీకరించడం ప్రారంభించడం, ఎటువంటి ఇన్ఫెక్షన్ లక్షణాలు కనిపించకపోవడం వైద్యులను ఆనందానికి గురి చేసింది. చికిత్స అనంతరం తల్లి, శిశువు ఇద్దరినీ స్థిర ఆరోగ్య పరిస్థితిలో డిశ్చార్జ్ చేశారు ఈ సందర్భంగా డా. జ్యోత్స్న మాట్లాడుతూ ఇలాంటి క్లిష్ట గర్భధారణలను సమయానికి గుర్తించి సరైన శస్త్రచికిత్స చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు అన్నారు డా. సత్యప్రియ సాహూ మాట్లాడుతూ ప్రీటర్మ్ శిశువులకు తక్షణమే సరైన చికిత్స అందిస్తే ప్రమాదాలను అధిగమించవచ్చు అని తెలిపారు. యశోదా ఆసుపత్రి యాజమాన్యం తెలిపిన ప్రకారం, అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం, సమన్వయంతో కూడిన చికిత్స విధానాల వల్ల ఇలాంటి క్లిష్ట కేసులను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు

# గ్రామం అభివృద్ధిలో భాగంగా నీటి సమస్య పరిష్కారం కోసం స్వంత నిధులతో బోర్ మోటార్ వెయించిన రఘునాథ్ వెరబెల్లి





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24 మంచిర్యాల :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కొరకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి స్వంతగా 10 లక్షలు ఇస్తా అన్న హామీ ప్రకారం మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి దండేపల్లి మండలంలోని నాగ సముద్రం గ్రామ ప్రజలు సర్పంచ్ గా నందుర్క సుగుణ ని గెలిపించడంతో ఆ గ్రామా అభివృద్ధిలో భాగంగా నీటి సమస్య పరిష్కారం కొరకు రఘునాథ్ వెరబెల్లి తన స్వంత నిధులతో వేయించిన బోర్ మోటార్ ని రఘునాథ్ వెరబెల్లి గ్రామ సర్పంచ్ నందుర్క సుగుణ,ఉప సర్పంచ్ పుదారి రమణయ్య తో కలిసి ప్రారంభించడం జరిగింది.

# కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ దత్తేశ్వరానంద భారతి స్వామిని కలిసిన ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



హైదరాబాద్ మార్చ్ 24 ;తమిళనాడు రాష్ట్రంలో ఉన్న కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ దత్తేశ్వరానంద భారతి స్వామివారిని మాజీ ఎంఎల్ఏ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కలిసి విశేషమైన ఆశీర్వచనంలను పొందారు.

# నెలరోజుల పాటు ఫ్రిజ్ & ఏసీ,రిపేర్ &సర్వీసింగ్ లో ఉచిత శిక్షణ

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 24 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :**స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ,సంగారెడ్డి లో 06.04.2026 నుండి నెలరోజుల పాటు ఫ్రిజ్ ఢ ఏసీ (ఎయిర్ కండిషనింగ్)ఏసీ ,రిపేర్ ఢ సర్వీసింగ్లోమెదక్,సంగారెడ్డి, జిల్లాలకు చెందిన గ్రామీణ యువకులకు, నెలరోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ యం,రాజేష్ కుమార్, తెలిపారు .ఈ అవకాశాన్ని గ్రామీణ నిరుద్యోగ యువకులు వినియోగించుకోవాలని,శికణలో వసతి,భోజనం,కోర్సు మెటీరియల్ పూర్తి ఉచితంగాఉంటుందని,శిక్షణ అనంతరం సర్టిఫికేట్ తో పాటుగా ,టూల్ కిట్, ఇస్తామని తెలిపారు (సంస్థ చిరునామా:బైపాస్ రోడ్,సంగారెడ్డి,వెలుగు ఆఫీస్ పక్కన,360 మండి ఎదురుగా)
కావలసిన డాక్యుమెంట్స్
రేషన్ కార్డ్ ,ఆధార్ కార్డ్ ,చదువుకున్న స్టడీ సర్టిఫికెట్స్ ,కుల ధ్రువీకరణ పత్రం,బ్యాంక్ వివరాలు,5 ఫొటోస్ .
పూర్తి వివరాలకు:9490103390 కి సంప్రదించగలరు......

## నవజాత శిశువులకు స్థానికంగా మెరుగైన వైద్య సేవలను అందించాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 24** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశువులకు స్థానికంగా మెరుగైన వైద్య సేవల నుంచి ఇతర ఆసుపత్రులకు తరలించకుండా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ అన్ని వార్డులను సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు, శుభ్రతను పరిశీలించారు. ఆసుపత్రిలో కొనసాగుతున్న నిర్మాణ, అభివృద్ధి పనులను పరిశీలించి, వాటిని త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే ఆస్పత్రిలో మెరుగైన వైద్యం సేవలు అందిస్తున్నారని కొనియాడుతూ వైద్యసిబ్బందిఅదనపుశిక్షణ పొంది ఇంకా మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జి.జి.హెచ్ సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఫర్ సర్వీసెస్ డాక్టర్ జగదీశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాటసారులకు దాహం తీర్చని చేతి బోర్లు

## అధికారులు పట్టించకపోవడంతో తుప్పు పట్టిపోతున్న బోర్లు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి** ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఐటీడీఏ ద్వారా వేయించిన చేతి పంపులు ఈరోజు అధికారులు పట్టించుకోకపోవడంతో తుప్పు పట్టి పోతున్నాయి తుపాకులగూడెం క్రాస్ రోడ్ మధ్య వేయించిన చేతి పంపులు బాటసారులకు దాహం తీరుస్తుందని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన పంపులు వేసవికాలం ఏ ఒక్క బాటసారి కూడా దాహం తీర్చిన దాఖలాలు లేవు ఇప్పటికైనా ఐటీడీఏ అధికారులు తక్షణం రోడ్డుకు బాటసారిల కోసం వేయించిన త్రాగునీటి పంపులను రిపేర్ చేసి బాటసారులకు దాహం తీర్చే విధంగా చేయాలని అధికారులను కోరుతున్నారు



## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల అనాధ మరియు వృద్ధ ఆశ్రమాల సందర్శన









**ఖమ్మం ప్రతిదీ మార్చి 24 (ప్రజాబలం)** ఖమ్మం స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 25ఢ26 న జరిగే జాతీయస్థాయి టెక్నీకల్ ఢకల్చరల్ ఫెస్ట్ శ్రీ చైతన్య ఉత్సవ్- 26 లో సామాజిక సేవ అనే అంశం లో భాగంగా ఖమ్మం పట్టణంలోని పదమూడు అనాథ మరియు వృద్ధ ఆశ్రమాల సందర్శించి వారికి కావలసిన నిత్యావసర సరుకులు వితరణ ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ తెలిపారు. బ్యాంక్ కాలనీలోని ఈశ్వరమ్మ ప్రశాంతి సదన్, జీవన్ సంధ్య ఆశ్రమం ఎన్ఎస్పి క్యాంప్, భవ్య శ్రీ ఓల్డ్ ఏజ్ హోమ్ నాయుడుపేట క్రాస్ రోడ్, మెఫీ స్వచ్ఛంద సేవా సంస్థ ఫర్ చిల్డ్రన్స్ పెద్ద తండా, నేనున్నాను ఓల్డ్ ఏజ్ హోమ్, మదర్ తెరిస్సా ఆశ్రమం బల్లేపల్లి, నేనున్నాను ఫౌండేషన్ ని కళాశాల విద్యార్థులు, సుమారు 500 మంది అనాధా మరియు వృద్ధ ఆశ్రమాలను ఉన్న వారికి కావాల్సిన నిత్యవసరం సరుకులు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలోకళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలోని స్థితిగతులపై విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న విద్యార్థులను అభినందిస్తూ, సమాజంలో వివిధ కారణాల చేత ఓల్డ్ ఏజ్ హోమ్స్ లో నివసిస్తున్న వారికి సహాయం చేయడం ద్వారా విద్యార్థులకి సమాజంలో వాస్తవ పరిస్థితులు అవగాహన చేసుకుని, ఎప్పుడూ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులపై ప్రేమానురాగాలు చూపాలని కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య గారు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు చదువులోనే కాకుండా సమాజంలో అన్ని రంగాలలో ముందుండేలాగా ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్, ఏవో వైశాలి,ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ జ్యోతి డాక్టర్ ప్రణతి డాక్టర్ చార్యులు శ్రీకుమార్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ముద్దసాని వేణు కు ఘన సన్మానం





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24 :** మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నూతన ఎన్నిక అయిన సందర్భంగా మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గా ముద్దసాని వేణు ను సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మంగళవారం రోజున మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కోర్విచెల్మ గ్రామ నాయకులు మాఊరికి ఉప అధ్యక్షుడులుగా పదవి వచ్చినశీదుకు అందరు సంతోషం పడ్డారు.మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు లకు ప్రత్యక ధన్యవాదములు అందజేశారు.ఈ కార్యక్రమం మాజీ ఎంపిపి గడ్డం శ్రీనివాస్, మొటపలుకుల గట్టయ్య, సత్తయ్య,సర్పంచ్ సరళ సుజాత కిరణ్,ఉప సర్పంచ్ కారుకురి తిరుపతి,వాట్స్ సభ్యులు, మండల నాయకులు,గ్రామ నాయకులకు,గణపతి,తిరుపతి కమలాకర్ తి ం ు ప తి , క ి ష ్ట య ్ య , వేంకటేష్,శ్రీనివాస్,మోగిళ్ళి,కార్యకర్తలకు యువ నాయకులకుల తోపాటు పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చ

## కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 24**మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ప్రపంచ -క్షయ వ్యాధి దినోత్సవం, 'క్షయ వ్యాధి -ముక్తు భారత్ రెండవ విడత ' ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ముఖ్యఅతిథిగా విచ్చేసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

ఈ ర్యాలీ డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం సమావేశం డి ఎం హెచ్ ఓ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవును-టిబినీ మనం అందరం అంతం' చేయవచ్చు అనే ఈ సంవత్సర- అనే నినాదంతో "ములుగు జిల్లాలో ఎంపిక చేయబడిన గ్రామాలలో క్షయ వ్యాధి నిర్ధారణ, వ్యాధి అరికట్టే చర్యలు, వ్యాధి చికిత్స పట్ల విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులును ఆదేశించారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో గ్రామాలలోని ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు సమాజంలోని ప్రతి ఒక్కరు తమ విధిగా ముందుకు వచ్చి, క్షయ వ్యాధి నిర్మూల న కార్యక్రమంలో పాలు పంచుకున్నప్పుడే క్షయ రహిత జిల్లాగా ములుగు మారుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, టీబి వ్యాధి ఒక బ్యాక్టీరియా వల్ల వస్తుందని, టిబి వ్యాధి గ్రస్తుల నుండి వారు మాట్లాడినప్పుడు లేదా దగ్గినప్పుడు తుంపర్లు గాలి ద్వారా ఒకరి నుండి ఇంకొకరికి వ్యాప్తి చెందుతుందని అన్నారు.

ఈరోజు నుండి టీబి ముక్తు భారత్ కార్యక్రమ రెండవ విడత వందరోజుల కార్యక్రమం ప్రారంభిస్తున్నామని, ఈ కార్యక్రమంలో 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి టీబి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని, ములుగు జిల్లాలో ఎంపిక చేయబడిన 20 గ్రామాలలో మొబైల్ ఎక్స్రే మిషన్ ద్వారా అందరికీ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని, దానితోపాటు అసంక్రమిక వ్యాధులైన మధుమేహము రక్తపోటు హిమోగ్లోబిన్ పరీక్షలు కూడా చేస్తామని, నిర్ధారణ అయినా రోగులకు వెంటనే టీబి చికిత్సను మొదలు పెడతామని, దీని ద్వారా టీబి వ్యాప్తి అరికట్టవచ్చునని వివరించారు. రెండు వారాల నుండి జ్వరము దగ్గు బరువు తగ్గడం ఇలాంటి వారికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో "తెమడ ను

సి బి నాట్ "పరీక్షలు నిర్వహిస్తామని దీని ద్వారా వ్యాధి నిర్ధారణ అవుతుందని , జి.జి.హెచ్ సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఫర్ సర్వీసెస్ డాక్టర్ జగదీశ్వర్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ నాగ అనీష్ మాస్ మీడియా అధికారి సంపత్ ప్రోగ్రామ్స్ డిపిహెచ్ఎం శకుంతల మానిటరింగ్ సూపర్వైజర్ వెంకట్ రెడ్డి సురేష్ బాబు సూపర్వైజర్స్ నిర్మల మేరీ దేవమ్మ జిల్లాటీబి ప్రోగ్రాం సిబ్బంది రమేష్ రాజు చందు ఆరోగ్య కార్యకర్తలు ఉమా, భాస్కర్ రాజన్న రవి హరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దండం పెడుతున్నా.స్పెషల్ ఫండ్ ఇవ్వండి

మేడ్చల్ జవహర్నగర్ ప్రాంతంలో చెత్త ఎక్కువ వేస్తున్నారని కేటీఆర్ రూ.500 వందల కోట్లు ఇచ్చి కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్ను ఏర్పాటు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ ప్రాంతాన్ని చెత్తకుండిలా తయారుచేసారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మంగళవారం నాడు శాసనసభలో మాట్లాడుతూ . నా మీద పగ ప్రజల మీద చూపెట్టకండి, మోరీలు లేవు, డ్రైనేజీలు లేవు, రోడ్లు లేవు, కరెంటు స్తంబాలు లేవు దాన్ని తీసుకోనిపోయి జీహెచ్ఎంసీలో కలిపారు. మీకు దండం పెడుతున్న దయచేసి స్పెషల్ ఫండ్ ఇచ్చి పేద ప్రజలను రోగాల భారీనుండి కాపాడండని కోరారు.

## వైద్య కళాశాల విద్యార్థులచే క్షయ వ్యాధి అవగాహన ర్యాలీ...



బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నాగర్ కర్నూల్ వైద్య కళాశాల 2024 విద్యార్థులచే క్షయ వ్యాధి అవగాహన ర్యాలీని వైద్యాధికారి డాక్టర్ పి.సృజన ప్రారంభించారు.సమాజంలో క్షయ వ్యాధిని త్వరగా గుర్తిస్తే, చికిత్సతో పాటు నిర్మూలన సాధ్యమవుతుంది అని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ప్రధాన రోడ్డు వెంబడి అంబేద్కర్ చౌరస్తా వరకు ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం టీవీ ముక్త్ భారత్ వారి ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నరేష్, మెడికోసోషల్ వర్కర్ డి.బాలమ్మ,హెల్త్ సూపర్వైజర్ అశోక్ కుమార్,చంద్రశేఖర్, క్షయ వ్యాధి సూపర్వైజర్ శ్రీనివాసులు,ఆరిఫ్,శ్రావణ్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు కే.మంగ,శ్వేత,ఆశా కార్యకర్తలు,కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 15 లక్షలతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**ప్రజాబలం ప్రతినిధి వేములాడ -24** వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ ఆవరణలో ఉన్న మున్సిపల్ పార్కు వద్ద సందర్శకుల, ప్రజల సౌకర్యార్థం 15 లక్షల వ్యయంతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి మంగళవారం రోజున మున్సిపల్ చైర్మన్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో వేములవాడ సర్వాంగ సుందరంగా దిన దినాన అభివృద్ధి చెందుతుందని రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత సౌకర్యాలు చేరేలా ప్రతినిత్యం ప్రజల కోసం పనిచేస్తామని పట్టణంలోని ప్రతి వార్డులో డ్రైనేజీలు సిసి రోడ్లు త్రాగునీటి సౌకర్యాలతో పాటు పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడం ద్వారా పట్టణ పరిశుభ్రతకు ప్రజల ఆరోగ్యానికి మంచిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఏ ఈ అనన్య, టీఓ అన్వేష్ ,స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్‌ల కోసం పోరాటం

## ఈనెల 25 ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపు

## 26న విద్యాసంస్థల బంద్‌కు పిలుపు




**ఖమ్మం ప్రతినిధి మార్చి 24 (ప్రజాబలం)** ఖమ్మం ఫీజు రీయింబర్స్మెంట్ మరియు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యు కదం తొక్కింది. ఈనెల 25 ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, 26 తేదీలలో విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చింది

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గోకినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 8.7 శాతం మాత్రమే నిధులు కేటాయించారని, అది విద్యార్థుల అవసరాలకు సరిపోదని అన్నారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన విమర్శించారు. పేద విద్యార్థులు స్కాలర్షిప్‌లపై ఆధారపడి చదువుకుంటున్నారని, ప్రైవేటు కాలేజీలు ఫీజులు చెల్లించకపోతే సర్టిఫికెట్లు ఇవ్వమంటూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద విద్యార్థుల సమస్యలపై మొండి వైఖరి ప్రదర్శిస్తోందని పిడిఎస్యు నాయకులు ఆరోపించారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్‌లు విడుదల చేయాలని విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.




ఈనెల 25, 26 తేదీలలో డిగ్రీ, పీజీ, బీఫార్మసీ, బీఈడీ, ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ కాలేజీల బంద్‌ను విజయవంతం చేయాలని పిడిఎస్యు పిలుపునిచ్చింది

ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, యాజమాన్యాలు కూడా ఈ బంద్‌కు సహకరించాలని కోరారు అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో విద్య రంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయకపోతే పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లేని పక్షంలో ఈ జిల్లాల ముగ్గురు మంత్రుల ఇల్లు ముట్టడిస్తాం వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాము, జిల్లా కమిటీ సభ్యులు విశ్వంత్, సంతోష్, వేణు, శ్రీకాంత్, దుర్గా, కార్తీక్, వంశి తదితరులు పాల్గొన్నారు

# ముఫ్త్ బిజిలి యోజన ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24 :** ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చి విద్యుత్ బిల్లులను తగ్గించడమే లక్ష్యంగా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన ప్రచార వాహనాన్ని రెడ్ కో ఆదిలాబాద్ డి.ఎం.ఎల్. శ్రీనివాస్,టి జి ఎన్ పి డి సి ఎల్ ఎస్.ఈ.రాజన్న ఇతర అధికారులతో కలిసి ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకుని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొందవచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా పథకం అమలు చేయడం జరుగుతుందని,1 కిలో వాట్ కు 30 వేల రూపాయలు, 2 కిలోవాట్లకు 60 వేల రూపాయల రాయితీ కాగా 18 వేల రూపాయల వరకు ప్రతి కిలోవాట్ కు, జి.హెచ్.ఎస్./ఆర్.డబ్ల్యూ.ఎ. (సాధారణ సౌకర్యాలు, ఈ.వి. చార్జింగ్) కోసం 500



కిలోవాట్ల వరకు రాయితీ అందుబాటులో ఉంటుందని, 3 కిలోవాట్లు అంతకంటే ఎక్కువ విద్యుత్తుకు 78 వేల రూపాయలు కాగా రాయితీ మొత్తం నేరుగా వినియోగదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సోలార్ ద్వారా నెలవారి వినియోగం,విద్యుత్ బిల్లులు, కాలుష్యం తగ్గించుకోవచ్చని, మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు సరఫరా చేస్తే నెట్ మీటరింగ్ ద్వారా డిస్కం నుంచి అదనపు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. గృహ విద్యుత్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు, సోలార్ కు అనుకూలమైన సొంత రూఫ్ టాప్ కలిగి గతంలో సోలార్ రాయితీ పొంది ఉండకూడదని తెలిపారు. జాతీయ పోర్టల్ ద్వారా ఌఌ.జూఎంబతీఋస్త్రష్ఠుతీ.స్త్రశీజ.ఱఅ లో, అధికృత వెండర్ల ఎంపిక, దరఖాస్తు ట్రాకింగ్ చేసుకోవచ్చని, 3 కిలోవాట్ల వరకు సోలార్ వ్యవస్థకు షూరిటీ అవసరంలేని వడ్డీ రుణ సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డి.ఈ.-మంచిర్యాల డి.మల్లేశం,ఎ డి ఈ మ-కమర్షియల్ జి.మోహన్ రెడ్డి,ఎ డి ఈ-మంచిర్యాల రూరల్ రాజశేఖర్,కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్కు స్థలం కేటాయింపు



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి మార్చి 24:**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని మేడ్చల్ మండలంలోని పూడూరు గ్రామంలోని సర్వే నంబర్ 608 లో గల స్థలాన్ని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కు కేటాయింపు కోసం మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. స్థలానికి సంబంధించిన వివరాలను మేడ్చల్ ఎమ్మార్వో అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మార్వో భూపాల్ ఆర్ఐ కుమార్ పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో,కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా కొనసాగుతున్న పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామంలోని అంతర్గత రహదారులు,మురుగు కాలువ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 10 రోజులకు ఒకసారి శుభ్రపరచాలని, మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన



త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలు తీరును పరిశీలించి లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని, ఇసుక కొరత లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, సకాలంలో నీటిని అందించి మొక్కలను పరిరక్షించాలని తెలిపారు. వీధి దీపాలు పగలు వెలుగకుండా అధికారులు పర్యవేక్షించాలని, విద్యుత్తును దుర్వినియోగం చేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జ్యోత్స్న,డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి అనిల్ కుమార్,పంచాయతీ కార్యదర్శులు,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వట్టెంలో డిపెప్ మిత్రుల రజితోత్సవ ఆత్మీయ సమ్మేళనం....



జిల్లా ప్రాథమిక విద్యా పథకం క్రింద విజయవంతంగా పనిచేసి విద్యా లక్ష్యాలను సాధించడంలో విశేష కృషి చేసిన రిసోర్స్ పర్సన్స్ గ్రూప్ 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రజితోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. వట్టెం గుట్టపై వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి సమక్షంలో ఉమ్మడి జిల్లాకు చెందిన సుమారు 100 మంది ఈవేడుకల్లో పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా అప్పటి అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సందడి ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా పాల్గొన్న మిత్రులు ఆయాజిల్లాలలో తాము చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ విద్యా రంగంలో ముఖ్యంగా పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తుల పాత్రపై వారు చేసిన పరిశోధనాత్మక అంశాలను నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమానికి అప్పటి నాలుగు జిల్లాల శిక్షణ ఇన్చార్జ్ గావ్యవహరించిన గాడి సురేందర్ అధ్యక్షులుగా వ్యవహరించారు.నాగర్ కర్నూలుకుచెందిన బి. వేణుగోపాల్,అడ్డాకులకు చెందిన శివకుమార్ వనపర్తికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,కల్వకుర్తికి చెందిన చంద్రశేఖర్,పెద్దమందడికి చెందిన వరప్రసాద్, రమాకాంత్,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఆవుల రాజిరెడ్డి

## 58,87,500, రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 24 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** నేడు నర్సాపూర్ పట్టణంలోని , శ్రీ సాయి కృష్ణ గార్డెన్స్ లో, నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన, 150,మంది లబ్దిదారులుకు, ముఖ్యమంత్రి,సహాయనిది (సీఎం ర్ ఫ్ )ద్వర మంజూరైనా, 58,87,500, విలువైన చెక్కులను, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్, శ్రీ ఆవుల రాజిరెడ్డి అందజేశారు, ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ, నిరుపేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు, ముఖ్యమంత్రి సహాయనిధి, ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని అన్నారు, అత్యవసర వైద్య ఖర్చులు, మరియు ఇతర అవసరాల కోసం, ఈనిది ప్రజలకు గొప్ప సహాయంగా ఉంటుందని అన్నారు, అలాగే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఇలాంటి పతాకాల ద్వారా అండగా నిలుస్తున్నారని, కొనియాడారు, ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచి, అవసరమైన ప్రతి సహాయం అందించడానికి కట్టుబడి ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.......



Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com